
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 14, మార్చి 2024 16 పేజీలు



# క్యాబినేట్‌లో ఆయనే నెంబర్ 2



పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, మంత్రి 16లో..

# కష్టమంటే అండగా నిలుస్తా..!



2 లో..

**ఇది ప్రజా ప్రభుత్వం**
**ప్రజల వద్దకే - ప్రజా పాలనా**
**పేదల ప్రభుత్వం - ఇందిరమ్మ ప్రభుత్వం**
**మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రభుత్వం**
**సుమారు రూ.75కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం మంత్రులు**

ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి: ఖమ్మం జిల్లా పాలేరు,ఖమ్మం నియోజక వర్గాల్లో బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావులు విస్తృత పర్యటన చేపట్టి సుమారు రూ.75కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్,సమాచార పౌర, సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూసుమంచి మండలంలోని గట్టు సింగారం గ్రామంలో ప్రజల అవసరార్థం రూ.10లక్షల వ్యయంతో, నాయకులగూడెం గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో, చేగొమ్మ గ్రామంలో రూ.18లక్షల వ్యయంతోనూ,చౌటుపల్లి గ్రామంలో రూ.13లక్షల వ్యయంతో సిసిరోడ్ల నిర్మాణాలకి శంకుస్థాపనలు చేశారు.

# నర్సరీలపై నియంత్రణ



2 లో..

**నాణ్యత అంశంలో రాజీపడేది లేదంటున్న సర్కార్**
**రూ.కోట్ల వ్యాపారంమీద నిఘా**
**రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించాలని హుకుం**
**నిరంతర పర్యవేక్షణకోసం హార్టికల్చర్‌కి ఆదేశాలు**

అశ్వారావుపేట:ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా..ఆమాటకొస్తే ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని వందలాది నర్సరీలపై సమగ్ర పర్యవేక్షణ ఉండితీరాలని కాంగ్రెస్ సర్కార్ సంబంధిత ఉద్యానవన అధికారులను ఆదేశించినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. నిత్యం కోటానుకోట్ల వ్యాపారం సాగుతుండగా.,అదే నిష్పత్తిలో మామిడి,కొబ్బరి,జీడిమామిడి,అంట్లతో పాటు వివిధ పూలరకాల మొక్కలు దేశంలోని పలు ప్రాంతాలకు రవాణా అవుతుండగా, హైబ్రెడైజేషన్ విషయంలో నాణ్యతలపై ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది.

# ముగ్గురూ ముగ్గురే..!



2లో..

**గెలిస్తే రెండవ సారి ఎంపీనే**
**'మహబూబాబాద్'లో త్రికోణపు పోటీ**
**ప్రధాన పార్టీల అభ్యర్థుల ఖరారు**
**ఎంపీ ఎన్నికల కోలాహలం మొదలు**

ప్రభాతవార్త, భద్రాచలం : ఈ నియోజకవర్గంలో ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీనే. మూడు ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు బలమైన నేతలు బరిలో నిలిచారు. త్రికోణపు పోటీ నెలకొంది. మూడు పార్టీలు కూడా లంబాడా సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే ఎంపిక చేశాయి. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. ఈ సారి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఆయా పార్టీలు ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ప్రధాన పార్టీలన్ని ఈ నియోజకవర్గాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తమ తమ అభ్యర్థుల గెలుపుకై ఇప్పటి నుంచే మైండ్ గేమ్ మొదలు పెట్టాయి.

# ఎన్నికలు ప్రశాంతగా జరిగేలా సహకరించాలి



16లో..

**ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే దృష్టికి తీసుకురావాలి**
**మణుగూరు ఆల్ పొలిటికల్ పార్టీల సమావేశంలో ఏఆర్వో,ఐటీడీఏ పీవో**

మణుగూరు, ప్రభాతవార్త, : పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆల్ పొలిటికల్ పార్టీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

# ఆగస్టు 15 నాటికి వైరాకు గోదావరి నీళ్లు...

**లింకు కెనాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రులు**
**నాలుగు నెలల్లో 1.20లక్షల ఎకరాలకు సాగునీరు**
**భద్రాద్రి రాముని సన్నిదిలో సీఎం చేసిన వాగ్దానం**



9లో..

# క్రష్టమంటే అండగా నిలుస్తా...!!

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి తిరుమలాయపాలెం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 19మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరైనారు. తదనంతరం ఖమ్మం నియోజకవర్గంలోని రూ.17కోట్ల వ్యయంతో ఖమ్మం, పాపటపల్లి ఆర్‌అండ్‌బి రోడ్ల విస్తరణ పటిష్ట పర్చు పనులకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామం వద్ద ఇరువురు మంత్రులు శంకుస్థాపన చేశారు. పల్లెగూడెం గ్రామం వద్ద ఆర్‌అండ్‌బి రోడ్ల విస్తరణ పనులకు రూ.55కోట్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. జూబ్లి పాత డిఈవో పాత కార్యాలయంలో రూ1.43కోట్లతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులకు, రూ2.80కోట్లతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన పనులకు ఇరువురు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ విధంగా బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు నియోజక వర్గాల్లో అనేక అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గొని సుమారు రూ.75కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం ఈ ప్రభుత్వంను ప్రజలవద్దకే పాలనను తీసుకువచ్చామని అన్నారు. ఆనాడు సోనియాగాంధీ చెప్పినట్లు పేదోడి ప్రభుత్వం, వారి కష్టాలను తీర్చేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు అంది తీరుతాయని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే పేదవాడికి కష్టం వచ్చిందంటే మేమున్నాం అని ఎదురొచ్చి నిలబడతారనే భరోసా కల్పించామని అన్నారు. మా ప్రభుత్వంలో వచ్చి ఇప్పటికి మూడు నెలల్లోనే 31వేల ఉద్యోగాలు ఇచ్చామని, గత ప్రభుత్వ వైఫల్యంలో టిఎస్‌పిఎస్ ద్వారా నియమించాల్సిన రెండు లక్షల ఉద్యోగాలు నిలిచిపోయాయని అన్నారు. అట్టి ఉద్యోగాల నియామకం కోరకు యుద్ధ ప్రాతిపదికన ఇప్పటికే గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు నోటిఫికేషన్ పిలిచామని మెగా డిఎస్సీ ద్వారా 11,062 ఉద్యోగాలు ప్రకటించామని అన్నారు. గత ప్రభుత్వం డిఎస్సీలో 2008 సంవత్సరం అర్హత సాధించిన విద్యార్థులకు మొండి చేయ్యి చూపించదని అట్టి వారందరికి మా ప్రభుత్వం త్వరలో నియామక ఉత్తర్వులు ఇవ్వబోతున్నామని అన్నారు. గతంలో 'ప్రజలు ఎమ్మెల్యేలను'.. 'ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని' కలిసే పరిస్థితి ఉండేది కాదని నేడు ప్రజలు ఎమ్మెల్యేలను నేరుగా కలిసే అవకాశం కలిగి ఉందని అదే విధంగా ప్రజలు నేరుగా ముఖ్యమంత్రినే కలిసే అవకాశం మా పాలనలో ఉందని ఇప్పటికే ప్రజలకు రుజువైనదని అన్నారు. అన్నా కష్టం వచ్చి ందని ఎవరు వచ్చినా ఎదురొచ్చి అండగా నిలిచి పెద్ద దిక్కుగా ఉంటామని అన్నారు. ప్రజలందరి అండదండలతో కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రభుత్వం - తుమ్మల**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసే విధంగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇప్పటికే ఆచరణలోకి తీసుకువచ్చామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటిల్లో ప్రభుత్వం ఏర్పడిన 100రోజులలోపే 5గ్యారెంటీలను అమలు చేసి చూపించిన ఘనత ఇందిరమ్మ ప్రభుతా ్వనికే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువురు మంత్రులతో పాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని, ప్రసాద్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ముగ్గురు ముగ్గురే ...!

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్ పార్టీ ముందస్తుగానే తమ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను మరోసారి రంగంలోకి దించగా ... ఇటీవల కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాంనాయక్‌ను ప్రకటించింది. తాజాగా బీజేపీ పార్టీ అజ్మీరా సీతారాంనాయక్‌ను తెరపైకి తెచ్చి తమ అభ్యర్థిగా వెల్లడించింది.

**-ముగ్గురు ముగ్గురే ...!**

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. త్వరలో ఎంపీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏజెన్సీతో కూడుకుని ఉన్న ఈ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదపడం ప్రారంభించాయి. గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు అన్ని సమాలోచనలు చేసి ఆయా పార్టీల అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున మాలోత్ కవిత, కాంగ్రెస్ పార్టీ నుంచి పోరిక బలరాంనాయక్, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్‌లు ఈ ఎంపీ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఈ ముగ్గురు కూడా గతంలో ఎంపీలుగా పనిచేసిన వారే. కాంగ్రెస్ తరుపున ఈ సారి బరిలో నిలుస్తున్న బలరాంనాయక్ 15వ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితపై ఓటమి పాలయ్యారు. బలరాంనాయక్‌ది ములుగు జిల్లా 2009లోనే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అంతకుముందు కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసి 68,957 ఓట్ల మెజార్టీతో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కుంజా శ్రీనివాస్‌పై బలరాంనాయక్ గెలుపొందారు. 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ సారథ్యంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. 2019 మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచిన మాలోత్ కవిత కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌పై 1,46,663 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కవిత తండ్రి రెడ్యానాయక్ పలు మార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అనుభవం ఉంది. 2009లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కవిత 2014లో తండ్రితో పాటు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈమె బీఎస్సీ వరకు చదువుకున్నారు. బీజేపీ తరుపున ఈ సారి ఎంపీగా బరిలో దిగుతున్న అజ్మీరా సీతారాంనాయక్ 2014లో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచి ఎంపీగా గెలుపొందారు. కాకతీయ యూనివర్సిటీలో ఇతను ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1994లో కేయూ నుంచి పీహెచ్‌డీ అందుకున్నారు. సీతారాంనాయక్‌కు బీజేపీ రెండవ జాబితాలో చోటు దక్కింది. మొన్నటి వరకు సీతారాంనాయక్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. 2014లో ఎంపీగా గెలిచినప్పటికి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం 2019లో సీతారాంనాయక్‌కు ఎంపీ టిక్కెట్ ఇవ్వలేదు. అయినప్పటికి పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న సీతారాంనాయక్‌ను బీజేపీ క్యాచ్ చేసి పార్టీలో చేర్చుకోవడమే కాకుండా ఈ సారి తమ పార్టీ తరుపున పోటీ చేసే అవకాశాన్ని కల్పించడం గమనార్హం. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి ముగ్గురు ప్రధానమైన అభ్యర్థులుగా నియమితులైన వీరు గతంలో ఒకసారి ఎంపీగా గెలిచిన వారే. రెండవ సారి విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. ఎవరికి వారు గెలుపుపై ఆశతో ఉన్నారు.

**ఎంపీ ఎన్నికల కోలాహలం మొదలు**

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తమ తమ పార్టీ అభ్యర్థులను గెలుపొందించుకోవడానికి ఆయా పార్టీలు ఇప్పటికే తమ పావులు కదుపుతున్నాయి. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మణుగూరులో భారీ బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరడం జరిగింది. బలరాంనాయక్‌ను గెలిపించే బాధ్యతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికు కాంగ్రెస్ అప్పగించింది. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాలు దాదాపు ఈ సారి కాంగ్రెస్ పరం అవ్వడంతో కాంగ్రెస్‌కు ఈ సారి గెలుపు అవకాశం మెండుగా ఉంటుందని ఆ పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు. గత ఎన్నికల్లో బలరాంనాయక్ ఓటర్లను పెద్దగా ప్రభావితం చూపలేదు. టీఆర్ఎస్ పార్టీ కూడా అప్పుడు మంచి ఊపులో ఉండడంతో కవిత గెలుపు నల్లేరుపై నడకలా సాగింది. బీఆర్ఎస్ తరుపున మరొక్కసారి సిట్టింగ్ ఎంపీ కవితకే అవకాశం కల్పించారు. కవిత గెలుపు ఎలా ఉంటుందనేది ప్రశ్నార్థకరంగా మారింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్ద ఎత్తున శక్తులు కూడగట్టుకుంటే కానీ కవిత గెలుపు అంత ఈజీ కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బీజేపీ తరుపున బరిలో నిలిచిన అజ్మీరా సీతారాంనాయక్ 2014లో ఎంపీగా గెలిచినప్పటికి రెండవ సారి అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన బాగా డీలా పడ్డారు. అంతంత మాత్రంగానే నియోజకవర్గంలో పర్యటన చేశారు. ఎక్కువ భాగం టీవీల ఇంటర్వ్యూలకే ప్రాధాన్యత ఇచ్చారు. ఏదో ఒక నామినేటెడ్ పోస్టు బీఆర్ఎస్ అధిష్టానం ఇవ్వకుండా పోతుందా అని ఎదురుచూపులు చూశారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో ఆఖరి క్షణంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. సీతారాంనాయక్ గెలుపు కోసం బీజేపీ మైండ్ గేమ్ ఆడుతుందని ప్రచారం జరుగుతుంది. సీతారాంనాయక్‌కు విద్యార్థుల సపోర్ట్ బాగా ఉంటుందని, ఉద్యోగుల అండదండలు కూడా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. ప్రధాన పార్టీల నుంచి హేమహేమీలు బరిలోకి దిగడంతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో త్రికోణపోటీ నెలకొని విజయఅవకాశాలు హోరాహోరీగా పోరాడ వారికే దక్కుతాయని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.

# సింగరేణికి జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :**

సింగరేణి సంస్థకు సింగరేణి క్రీడాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ) వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యానికి మానసికోల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. గత వార్షిక పోటీల్లో సత్తా చాటి బహుమతులు పొందిన క్రీడాకారులకు జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఎండీ మదార్ సాహెబ్, వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, కోడి కృష్ణమూర్తి, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలపై నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో విచ్చలవిడిగా., హార్టికల్చర్ అజమాయిషీ లేకుండా., కొందరు యజమానుల ఇష్టారాజ్యంగా పేట్రేగిపోతున్న గాడి తప్పిన వ్యవస్థని దారిలో పెట్టేందుకు ప్రస్తుత సర్కార్ దృష్టిసారించినట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. ఇందుకుగాను ఆయా జిల్లాల ఉద్యానవన అధికారులకు రాజధాని నుంచి అనేక మార్గదర్శకాలు అందినట్లు సమాచారం. అత్యంత ప్రాధాన్యత గల ఈ రంగానికి సంబంధించి ఈరోజునుంచీ సమగ్ర వివరాలను అందించడం జరుగుతుంది. ఇక వివరాల్లోకి వెళదాం.

**2017 నర్సరీ చట్టాన్ని అనుసరించాల్సిందే:**

రైతులను మోసగించే నర్సరీలను సమగ్ర విచారణ ద్వారా జైలుకు పంపించాలనేది ఈచట్టపు మౌలిక లక్ష్యం. అంట్లుకట్టే దశ నుంచి రైతులకు విక్రయించే వరకూ ఉన్న అన్ని దశల్లో హార్టికల్చర్ అధికారుల పర్యవేక్షణ అనివార్యమని 27 పేజీల ఈ 2017 నర్సరీల నియంత్రణ చట్టం చెబుతున్నది. ఉద్యాన నర్సరీల నియంత్రణ చట్టం 2012కి తాజా రెగ్యులేషన్ అనేక సవరణలు చేసింది. రైతులను మోసగించే ఏ చర్యలనూ సహించరాదని, ఎక్కడ తేడా వచ్చినా సదరు నర్సరీల యజమానులపై పిడి చట్టాన్ని ప్రయోగించాలని అందులో కఠిన నిబంధనలు విధించారు. నర్సరీల నిర్వాహకులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. దరఖాస్తు-కె ప్రకారం పర్మిట్లను ఫారం-ఎల్ లో సమర్పించాలి్స ఉంటుంది. నాసిరకం మొక్కలు, రకంకాని రక ం, జన్యుపరమైన సమస్యలు ఏవేని మొక్కల ఉత్పత్తిలో వచ్చినట్లుయితే, సంబంధిత బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఆయా నర్సరీల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా, ఆ పర్మిట్లను రద్దుచేసే అధికారం(ఒకవేళ ఉంటే) కూడా ఈచట్టం దఖలు పరచింది. దరఖాస్తుదారులు తాము నర్సరీలను ఏర్పాటుచేయబోయే భూముల సమగ్ర వివరాలను అందించాలి. ఎన్ని ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు, లేఅవుట్లతో పాటుగా, ఈభూములు గిరిజనేతర ప్రాంతాల్లో ఉన్నాయా లేదా, అనే వివరాలను తప్పకుండా పొందుపరచాలి. బోరుబావులు, విద్యుత్ కనెక్షన్ల వివరాలు, వీటికి డ్రిప్ పొందిన విధానమేమిటి, కమర్షియల్ సెక్టార్‌లో ఉన్న ఈ నర్సరీలకు డ్రిప్ పరికరాలను పూర్తి ధరతో కొనుగోలు చేశారా లేదా, విద్యుత్ కనెక్షన్లు ఉచిత కనెక్షన్లుగా ఉన్నాయా, లేక వ్యాపార క్యాటగిరికింద ఉన్నాయా, ఏదేని ప్రభుత్వ సబ్సిడీలను ఈవ్యాపారానికి వినియోగిస్తున్నారా లేదా అనే విషయాలను స్పష్టంగా తెలియచెప్పాల్సి ఉంటుంది. " ఎఫ్ " రిజిస్టర్ ద్వారా విధిగా లైసెన్సుల వివరాలను వినియోగదారులకు పారదర్శకంగా అందుబాటులో ఉంచాలి. నర్సరీలో ఉత్పత్తి కాబడిన మొక్కల వివరాలు అంటే మదర్‌ప్లాంట్ల సేకరణ, రూట్‌స్టార్ (వేరుమూలం), తదితర వివరాలను క్లాజ్ (బి), సెక్షన్-6కు అనుగుణంగా నర్సరీ చట్టం ప్రకారం నిత్యం అందరికీ అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. పలు పండ్ల మొక్కల సోర్స్, బిల్లుల వివరాలు, బ్యాచ్‌లేదా లాట్ నెంబర్లు, విత్తనపరీక్ష, డాక్యుమెంట్లు, ప్యాకింగ్‌తేది వంటి సమాచారం కూడా వినియోగదారులకు అందుబాటులో ఉండాలి. క్లాజ్ (జి) సెక్షన్-6 ప్రకారం పండ్లమొక్కల పేరు, రకం, ముఖ్యంగా ఆ మొక్కల వయస్సు, కొనుగోలుచేసిన వ్యక్తిచిరునామా తెలియజేయాలి. నర్సరీలో మొక్కల ఎదుగుదలకు తీసుకున్న సస్యరక్షణ వివరాలను తెలియజేసే రిజిస్టర్‌ను కూడా నిర్వహించాలి. "ఫారం-జె" లో తల్లి మొక్కలకు సంబంధించి ప్రత్యేక సమాచారం నమోదు చేయాలి. ఏడాదిలో ఏ మదర్ ప్లాంటునుంచి ఎంత సాయన్ మెటీరియల్‌ను సేకరించారో స్పష్టం చేయాలి. ఈ రిజిస్టర్లను సంబంధిత అధికారులతోపాటుగా, పౌరులెవరైనా తనిఖీచేసే వీలున్నది. దీనిపై 2016 లోనే నాటి హార్టికల్చర్ విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నర్సరీ నిర్వాహకులకు ఖచ్చితమైన ఆదేశాలిచ్చినా ఫలితం కనపడలేదని, అక్రమాలు మితిమీరాయని రాష్ట్రస్థాయి అధికారి ఒకరు ప్రభాతవార్తకు వివరించారు.. ఇందులో ఎట్టిపరిస్థితుల్లో రాజీలేదని హెచ్చరించారు. ఈవిషయంలో ఏదేని సంబంధిత హార్టికల్చర్ అధికారి నిర్లక్ష్యం వహిస్తే., ఈ అక్రమాల్లో వారికి కూడా వాటాలు ఉన్నట్లుగా భావించాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా మదర్‌ప్లాంట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, నర్సరీల్లోనే ప్రత్యేకంగా వాటి బ్లాక్ ్సని ఏర్పాటుచేయాల్సి ఉంటుందని వివరించారు. పౌరులెవరైనా సరే అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ముందు స్థానిక హెచ్‌ఓ కు తెలియపరచాలని, అక్కడ స్పందన లేకపోతే పై వారి దృష్టికి తీసుకువస్తే చర్యలు తప్పవన్నారు.

**రిజిస్ట్రేషన్ అనివార్యం :**

దీంతోపాటు ప్రతీ నర్సరీ చట్టపరిధిలో విధిగా రిజిస్ట్రేషన్ చేయించాల్సిందేనని సర్కార్ ఆదేశాలిచ్చింది. తెలంగాణా రిజిస్ట్రేషన్ ఆఫ్ హార్టికల్చర్ నర్సరీస్ రెగ్యులేషన్ ఏక్ట్ 2010 ద్వారా ఇది అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత ఉద్యానవన అధికారులదేనని తాజాగా పేర్కొన్నారు. ఇందులో పొందుపరచబడిన మొత్తం 23 విధివిధానాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏఒక్కదాన్ని నిర్లక్ష ్యం చేయరాదని హెచ్చరించారు. ఈ అంశాలన్నింటిమీదా సీరియల్ కథనాలను అందించడం జరుగుతుంది.

## కార్పొరేషన్‌ల ఏర్పాటుతో వెల్లివిరిసిన హర్షాతిరేఖలు





*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్నా ఏర్పాటు చేయని మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి మున్నూరుకాపుల ఆకాంక్షను నెరవేర్చారని కాంగ్రెస్ నాయకులు, ఇల్లెందు మున్నూరుకాపు పట్టణ అధ్యక్షుడు పింగళి నరేశ్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపుల ఆర్థికాభివృద్ధికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల మున్నూరుకాపుల తరుపున కృతజ్ఞతలను తెలియజేశారు. గత పాలకులకు మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పలు మార్లు విన్నవించినా పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో సంఘంలోని ఎంతో మంది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక తోడ్పాడు అందనుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు, రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, ఛైర్మన్ యదల్లపల్లి అనసూర్య, ఫ్లోర్‌లీడర్ కొక్కు నాగేశ్వర్‌రావు, పగడాల చందు, చిల్ల శ్రీనివాస్, రావుల రమేశ్, కూతరు అరుణ్ కుమార్, చెట్టి సునీత, మదారమ్మ, చంద్రకళ, రిపోర్టర్ ఉమా, భారతి, కొండపల్లి సావిత్రి, పసుపులేటి సాయి పాల్గొన్నారు.

–ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో...

ఇల్లెందు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక కళాసీబస్తీలోని కన్యకాపరమేశ్వరి భవనం వద్ద ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు సీఎం చిత్రపటానికి సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఎన్నోసంవత్సరాల పోరాటి ఫలితంగా ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యుల అభ్యున్నతి సాధ్యం కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి కృష్ణ, ఆర్వపల్లి రాధాకృష్ణ, పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, పల్లెర్ల చంద్రశేఖర్, పసుమర్తి నాగేశ్వర్‌రావు, నగేశ్, గౌరిశెట్టి విజ్ఞాన్, రాచర్ల వెంకటేశ్వర్లు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



*అన్నపురెడ్డిపల్లి, మార్చి 13, ప్రభాతవార్త*

ఆర్యవైశ్యుల చిరకాల కోరిక, ఆర్యవైశ్య కార్పోరేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్ ఆమోదంతెలుపటంతో మండల వ్యాప్తంగా ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోకాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆర్యవైశ్య పెద్దలు వనమా గా ంధీ ఆద్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో కూడా పేదవారు ఉన్నారని, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగాపోరాడుతున్నా పట్టించున్న వారే లేరని, కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 95 రోజుల్లోనే కార్పోరేషన్‌ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్పోరేషన్ ఏర్పాటు చేయటంలో కీలక పాత్రపోషించిన ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యులు ఋణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుపర్సా వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, ఆర్యవైశ్య ప్రముఖులు జంగాలశ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, ముక్తేశ్వరరావు, సీతయ్య, సత్యం, పుల్లారావు, ప్రదీప్, ప్రవీణ్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో గ్రాఫర్ జితేందర్‌రెడ్డి మృతి

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*



తల్లాడలో ఫొటోగ్రాఫర్‌గా జీవనం సాగించిన దగ్గుల జితేందర్‌రెడ్డి (46) మృతిచెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఎంతో సౌమ్యుడిగా ఉండే జితేందర్‌రెడ్డి మరణంతో తల్లాడలో విషాదం అలుముకుంది. జితేందర్‌రెడ్డి భార్య, ఇద్దరు కుమారులుండగా పెద్ద కుమారుడు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ బుధవారం చివరి పరీక్ష వ్రాసి తండ్రి పార్థీవదేహం వద్దకు వచ్చి రోధిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది.

## కేసీఆర్ అభిమాని బేగం మృతి

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన కేసీఆర్ అభిమాని షేక్ బేగం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసుబ్, ముస్లిం మత పెద్దలు మౌలిసాబ్, షేక్ మస్తాన్, బీసీ సంఘం నాయకులు చల్లా నాగులు తదితరులు బేగం పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మద్యపాన నిషేధానికై సహకరిండండి

*గుండాల, ప్రభాతవార్త:*

గుండాల మండలం సాయనపల్లి పంచాయితి పరిధిలోలని అన్ని గ్రామాల్లో మధ్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ బుధవారం గ్రామ పెద్దలు గుండాల సీఐకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పంచాయతీపరిధిలోని కిరాణా దుఖాణాల్లో సైతం మద్యంను విక్రయిస్తుండటంతో యువత మద్యానికి బానిసై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసుకుంటున్నారని తెలిపారు. మధ్యానికి బానిసై ఇప్పటికే పలుకుటుంబాలు వీధినపడ్డాయని సాయనపల్లి పంచాయతీ పరిధిలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామపెద్దలందరం కలసి నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. గ్రామ పంచాయితీలో భవిష్యత్తులో ఏ ఒక్కకుటుంబం మధ్యపానం వల్ల నష్టపోకూడదని, యువత పెడదోవపట్టకుండా ఉండాలంటే పోలీసులు సహకరించాలని విన్నవించారు. గ్రామపంచాయితీ పరిధిలోగల వివిధ గ్రామాల్లో అక్రమంగా విక్రయిస్తున్న మద్యంను అరికట్టి నివారించాలని కోరారు.

## సూరంపల్లిని పరామర్శించిన రేణుకాచౌదరి



*కొణిజర్ల, మార్చి 13, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రేస్ నాయకుడు సూరంపల్లి రామారావుపై ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులచే కత్తిపోటుకు గురై హైదరాబాద్ ఏసియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సూరంపల్లిని సీనియర్ కాంగ్రేస్ జాతీయ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తన భర్త శ్రీధర్‌చౌదరితో కలిసి బుధవారం పరామర్శించి వైద్య సహాయం ఏ విధంగా అందుతుందని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం సూరంపల్లి ఆరోగ్య పరిస్థితిపై హాస్పిటల్ యాజమాన్యం వైద్యులతో మాట్లాడి త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తుకు నేడు చివరి తేదీ

*పినపాక, మార్చి 13, ప్రభాతవార్త*

త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కుకోసం దరఖాస్తు నేటితో గడువు ముగియనున్నట్లు తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఓటర్ల జాబిలో ఓటరుగా నమోదు చేసుకునే అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు క తహసీల్దార్ కార్యాలయంలో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

# నేరాలు-దారుణాలు

## త్రుటిలో తప్పిన లారీ పెను అగ్నిప్రమాదం

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బుధవారం పెను అగ్నిప్రమాదం త్రుటిలో తప్పింది. కోదాడ నుంచి ఖమ్మం వైపుకు భారీ లోడుతో వెళ్తున్న లారీకి పెట్రోల్ బంక్ సమీపం లోని టర్నింగ్‌లో కరెంట్ తీగలు తగలటంతో లారీ పైన మంటలు చెలరేగి పొగలు వస్తుండాటాన్ని గమనించిన కొందరు హమాలీలు లారీని నిలిపివేసి, లారీ పైకి ఎక్కి నీళ్ళతో మంటలను ఆర్పివేసారు. ఎవ్వరు చూడకపోతే పిఎస్సార్ సెంటర్‌లో పెద్ద అగ్నిప్రమాదం జరిగి ఉండేది. పెను అగ్నిప్రమాదం జరగకుండా కాపాడిన హమాలీలను ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

*చంద్రుగొండ, మార్చి 13 - ప్రభాతవార్త:*

మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో రహదారి కూడలి వదనద జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన ఇదనదరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కూడలిలో





రోడ్డు దాటుతున్న బైక్‌ని కొత్తగూడెం నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న గాదె ఉపేందర్, రామిశెట్టి బాలప్రసాద్ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు , స్థానికులు 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కన్నవారికి,ఉన్న ఊరికి మంచిపేరు తేవాలి

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి.13,*

పదోతరగతి విద్యర్థులు కష్టపడి చదివి నూరుశాతం ఉత్తీర్ణత సాదించి కన్నవారికి, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావలని వక్తలు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం పదో తరగతి విద్యర్థిని, విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ప్రాదానోపాద్యాయురాలు టి.ఉషరాణి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి సోయం ప్రసాద్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లి ఖార్జునరావు, మండల కాంగ్రెస్ నాయకులు అత్తూలూరి వెంకటరామారావు, చినశెట్టి యుగందర్, పాకనాటి శ్రీను, చినబాబు, శంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదువుకోవటం ద్వారా ఉన్నత విలువలతో పాటు సమాజంలో మంచి గుర్తింపు పోందవచ్చాన్నారు. పదోతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాదించటం ద్వారా కన్నతల్లి దండ్రులకు, ఉన్న ఊరికి మంచి పేరు తెవలన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గో న్నారు.

## చిరు ధాన్యాలపై అవగాహన

*అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రభాతవార్త:*

పోషణ పక్వాడ్‌లో భాగంగా పట్టణ సమీప పేటమాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో బుధవారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు రాగిజావ తయారు చేపించి పెట్టారు. చిరుధాన్యాల్లో మంచి పోషకాలు ఉంటాయని క్రమం తప్పకుండా ఇవి తీసుకోవాలని సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, వరలక్ష్మి, పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, ఆయా, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాల ఏర్పాటుకు నగదు అందజేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్ళలో, ప్రదేశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పట్టణంలోని పలు డ్రైవర్ల యూనియన్‌లు, పలువురు దాతలు స్వతహాగా వచ్చి ట్రాఫిక్ పోలీసులకు వితరణ చేస్తున్నారు. ఈ తరుణంలో బుధవారం ఆర్టీసీ ఇన్‌గేట్, అవుట్‌గేట్, మణుగూరు, కుక్కునూరు, టాటా మ్యాజిక్ అడ్డ యూనియన్ అడ్డాలో సీసీ కెమెరా ఏర్పాటు నిమిత్తం రూ.7వేలను భద్రాచలం ట్రాఫిక్ పోలీసులకు ఆటో అడ్డా యూనియన్ నాయకులు, సభ్యులు అందజేశారు.

## ఘనంగా ఐద్వా ఆవిర్భావ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణ కార్యదర్శి డీ.సీతాలక్ష్మి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ .. 1980లో మోటూరి ఉదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘంగా ఏర్పడి 1981లో ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకుని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఐద్వా సంఘంగా ఏర్పడి మహిళలకు రక్షణగా, మహిళా హక్కుల సాధన కోసం పోరాడుతుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, హింసలకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు అన్ని విధాలుగా తోడుంటూ, రక్షణ కల్పిస్తున్నారని, మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి ఐద్వా అండగా ఉంటుందన్నారు. నేటి మహిళలు రాజకీయంగా ఎదిగి హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. చట్టసభలో మహిళలకు 50 శాతం సీట్లు రిజర్వేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీ.నాగలక్ష్మి, పీ.లక్ష్మీకాంతం, ఎం.శాంతి, కృష్ణకుమారి, పీ.దేవి, పీ.చంద్రజ, డీ.హాశ్విత, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో భద్రాచలంలోని పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు ధరణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షల సామాగ్రిని ప్రధానోపాధ్యాయురాలు పద్మజ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ చైతన్య మాట్లాడుతూ .. విద్యార్థులు పరీక్ష సామాగ్రిని పరీక్షల్లో సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదువుకుని సమాజంలో మంచి స్థాయిలో ఉండాలని, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ ఉండి ఉన్నత విద్యకు సహాయం కావాలనే విద్యార్థులకు ధరణి ఫౌండేషన్ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాముని సన్నిధిలో ప్రకటించడం శుభపరిణామం

**-సీఎం భద్రాచలం పర్యటన నిరాశే మిగిల్చింది**

**-భద్రాచలం పట్ల జరిగిన వివక్షను ఈ ప్రభుత్వం సరిచేయాలి**

**-5 పంచాయతీలపై అసెంబ్లీ తీర్మానం చేయాలి**

**-అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల విజ్ఞప్తి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం వస్తున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణాభివృద్ధి, సమస్యలపై నిర్దిష్టమైన ప్రకటన చేస్తారని కోటి ఆశలతో ఎదురుచూసిన భద్రాచలం ప్రజలకు నిరాశ మిగిలిందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పేర్కొన్నారు. సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీల ప్రెస్‌మీట్‌లో అఖిలపక్షం తరుపున సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ముందుగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాముని సన్నిధిలో



ప్రకటించడం శుభపరిణామం అన్నారు. భద్రాచలం నియోజకవర్గం సమస్యలతో పాటు భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలు కరకట్ట, ఐదు గ్రామపంచాయతీలు, శ్రీరాముడి ఆలయం అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయడం తదితర ప్రధాన అంశాలపై నిర్దిష్టంగా ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం పట్ల ప్రజలలో నిరాశ మిగిలిందని అన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణంలో వరదల సందర్భంలో ముంపుకు గురైన ప్రజలు మానసిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ వలన నిర్వాసితులుగా మారే ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను బలోపేతం చేయాలని అన్నారు. కరకట్టకు ఇరువైపులా చెట్లు పెరిగి నెర్రలు బారాయని, కరకట్ట బలోపేతం చేసి నెర్రలు సరిచేసి రిపేర్లు చేయాలని, అలాగే కరకట్టకు ఆరు స్లూయిజ్‌లకు మరమ్మత్తులు చేసి అధునాతన మోటార్లు ఏర్పాట్లు చేయడం ద్వారా పట్టణంలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ కలపడం కోసం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి, కేంద్రంలోని బీజేపీ ద్వారా ఆర్డినెన్స్ తీసుకురావాలని, అందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాముని ఆలయం అభివృద్ధికి, సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కోరారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి మూడు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్నందున హస్పిటల్‌లో నిరంతరం రోగులతో కిటకిటలాడుతున్నందున డాక్టర్లు, ఇతర సిబ్బంది లేని కారణంగా తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తక్షణమే సిబ్బంది కొరతను తీర్చాలని కోరారు. తదితర సమస్యల పరిష్కారం కోసం ఖర్చు అయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇటువంటి సమస్యలపై నిర్దిష్ట ప్రకటనను శ్రీరామనవమి నాటికైనా చేయాలని అఖిలపక్షం తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకుడు రావులపల్లి రవికుమార్, తెలుగుదేశం నాయకుడు కొడాలి శ్రీనివాసరావు, ప్రజాపందా మాస్ లైన్ నాయకురాలు కెచ్చెల కల్పన, మాలమహానాడు అధ్యక్షుడు దాసరి శేఖర్, సీపీఎం, సీపీఐ నాయకులు యం.బి.నర్సా రెడ్డి, శివాజీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో నందు ఔట్‌సోర్సింగ్ విభాగంలో అసిస్టెంట్ మెకానిక్ వర్కర్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా కార్మికుల ఖాతాలో జమ చేయకుండా పీఎఫ్ డబ్బులు వాడుకున్న సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఖమ్మం వారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పాటు భద్రాచలం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు ఒకటిరెండు రోజుల్లో కాంట్రాక్టర్‌తో మాట్లాడి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని సకాలంలో పీఎఫ్ డబ్బులు జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి, పట్టణ నాయకుడు గడ్డం స్వామి, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ పాయం ఎర్రబాబు, నరేష్, రంగారెడ్డి, చలపతిరావు, మహేష్, వెంకటేష్, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

**-మహిళకు గాయాలు**

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బొడ్డా గ్రామ సమీపంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ క్రమంలో గ్రామాన్ని చుట్టుముట్టిన పోలీసులకు క్రాస్ ఫైరింగ్ చోటు చేసుకుంది. దీంతో గ్రామానికి చెందిన ఓఎం రాజే గాయపడింది. గాయపడిన మహిళను భైరంఘడ్‌లోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం జగదల్ పూర్‌కు అంబులెన్స్‌లో తరలించారు. గత జనవరి 30వ తారీకున ఇదే గ్రామానికి చెందిన యువకుడు ఎదురు కాల్పుల్లో మృతి చెందాడు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గుండె గు"బిల్లు"

**-కరెంటు బిల్లు చూసి షాక్‌లో వినియోగదారుడు**

**-రూ.49వేల బిల్లు చేతిలో పెట్టిన విద్యుత్ సిబ్బంది**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 200ల లోపు యూనిట్ల జీరో బిల్లు వస్తుందనుకొని ఎంతో ఆశతో ఎదురుచూసిన ఆ విద్యుత్ వినియోగదారుడు మార్చి నెల విద్యుత్ రీడింగ్ తీసుకోవడానికి వచ్చిన సిబ్బంది రూ.49,564ల బిల్లును చేతిలో పెట్టడంతో ఆ బిల్లును షాక్‌లో వినియోగదారుడు ఉండిపోయాడు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కే.కే.ఎన్.వీ.కృష్ణ అనే వినియోగదారుడు సర్వీస్ నెంబర్ 170 కేటగిరి 01కు చెందిన మార్చి నెల రీడింగ్ తీసుకొనుటకు ఇటీవల విద్యుత్ శాఖ సిబ్బంది రీడింగ్ తీసుకొనుటకు ఆ సర్వీసు గల ఇంటి వద్దకు వచ్చారు. మీటర్ రీడింగ్ తీసుకుని మార్చి నెల బిల్లు రూ.49,564 బిల్లును చేతిలో పెట్టడంతో మార్చి నెల బిల్లు చూసి మూర్చలోకి వెళ్ళినంత పనైంది. గత జనవరి, ఫిబ్రవరి మాసాల్లో 250, నుండి 300ల వరకు వచ్చే నెలవారీ కరెంటు బిల్లు సుమారు రూ.50వేలు రావడంలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు. ఇదేమిటని విద్యుత్‌సిబ్బందిని ప్రశ్నించగా .. ఎక్కడో పొరపాటు జరిగింది .. సరి చేస్తామని, అధైర్య పడవద్దని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు. అప్పటి నుంచి విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ తిరగడం అతని వంతు అయ్యింది. కొత్తగూడెంలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళితే తప్పులు సరిచేస్తారని, విద్యుత్ అధికారులు అతనికి తెలిపారు. ఎక్కడో పొరపాటు జరిగిందని వినియోగదారుడికి చెప్పగా మీరే సరి చేసి ఇవ్వాలని, మీరే తప్పును సరిచేసి నాకు కొత్త బిల్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ సిబ్బందితో తెలిపాడు. ఇంతవరకు తప్పుగా వచ్చిన బిల్లును సరిచేయాలని, వీలైనంత తొందరలో మార్చి నెలలో అధికంగా వచ్చిన బిల్లును సరి చేసి వాస్తవబిల్లును అందించాలని వినియోగదారుడు విద్యుత్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామ శివారులో ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీ కొనడంతో ముగ్గురు యువకులకి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే ఆర్.కొత్తగూడెం నుండి చర్లకు వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. గాయాలపాలైన వారిలో ఒక మహిళ ఉన్నారు. వీరిని గ్రామస్తులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదానికి కారణం మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడపటంతో గాయాలైనట్లు తెలిసింది. వీరి స్వగ్రామం మేజర్ పంచాయితీ పరిధిలోని కందిపాడు గ్రామం

## బిసి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ధన్యవాదాలు

*బోనకల్, మార్చి 13, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు బిసి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల బిసి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బోనకల్ మండల బి సిసెల్ అధ్యక్షులు కందుల పాపారావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగా ఉపయోగించున్నాయన్నారు. వారి ఆర్థిక స్థితిగతులపై ఈ ఏనాడు ఆలోచించ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం, బిసిలకు సముచిత స్థానం కల్పిస్తూ నూతన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంఎల్సి ఓటరు నమోదుకు నేడు ఆఖరు

*బోనకల్, మార్చి 13, ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు నేడు గురువారం చివరి తేది అని తహసీల్దార్ ఏ.పూర్ణచందర్ తెలిపారు. 2020 అక్టోబర్ 31 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఫారం-18 ఆప్లికేషన్ పూర్తి చేయాలని తహసీల్దార్ సూచించారు.

## విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేయాలి



*బోనకల్, మార్చి 13, ప్రభాతవార్త*

విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను కోరినట్టు సంఘం సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మండలాధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో సంత్సరాలుగా ఇబ్బంది పడుతున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ చేతివృత్తులు చేసే వారు ఇబ్బంది పడుతున్న విషయం గురించి తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఫెడరేషన్ ఎండి మల్లయ్య భట్టు వారి కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వద్ద హన్మాండ్లు చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉత్తర్వులు 2015 లోనే జారీ చేశారని ఆయన తెలిపారు. కనుక విశ్వబ్రాహ్మణులందరూ కార్పొరేషన్ లేదని అనుకోవద్దని, జీఓ కాపీని ఈ రోజు తీసుకున్నట్టు తెలిపారు. బోనకల్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం 329/2021 సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు కొండపర్తి వీరభద్రాచారి, మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ విశ్వజ్ఞ చారి, మండల ప్రచార కార్యదర్శి వజ్రాల రాధాకృష్ణమాచారి, కోశాధికారి నాచర్ల బ్రహ్మం, సహాయ కార్యదర్శి రావుట్ల లక్ష్మణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ సాతానిగూడెం ఫీడర్‌లోని సాతానిగూడెం, సుక్కితండా, నారాయణపురం, రాజీవ్‌నగర్ గ్రామాలలో గురువారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం తెలిపారు.గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.చెట్లకొమ్మలు తొలగింపు, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి



*ఎర్రుపాలెం, మార్చి 13, ప్రభాతవార్త:*

రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో వినోద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్‌డెస్క్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్‌లో ఏవిధమైన దరఖాస్తులు మ్యాచ్ చేస్తున్నారో పరిశీలించారు. దరఖాస్తులను అప్‌లోడ్ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను కంప్యూటర్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో లేబర్ మోటివేషన్ చేస్తున్న వివరాలను ఏపీవో నాగరాజును అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను 250కు పెంచవల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటారని అధికారులను ప్రశ్నించారు. మండలంలో ఉన్న బోర్ల వివరాలను ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని మండల అధికారులను ఆదేశించారు.

## వైభవంగా సీతారామ రాధాకృష్ణ కళ్యాణోత్సవాలు



*కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

కామేపల్లిలో సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిరంలో సీతారామచంద్ర రుక్మిణి సహిత రాధాకృష్ణల కళ్యాణోత్సవాలను బుధవారం సాంప్రదాయ బద్దంగా అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు.మందిరం 29వ,వార్షికోత్సవం సందర్భంగా గత వారం రోజులుగా హరే రామ నామ సంకీర్తన సప్తహాలు మంగళ హారతితో ముగిశాయి.అనంతరం స్వామి వారిల కళ్యాణోత్సవాలను వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు భగవాన్ నామస్మరణ చేస్తూ వీక్షించారు.కాళీ వనాశ్రమానికి చెందిన రామానుజుదాస్ కళ్యాణ విశిష్టతను వివరిస్తుండగా బలగం భార్గవశర్మ అవధానులు తుంగతుర్తి రామకృష్ణ శాస్త్రీ, నర్సింహాశర్మ అర్చక స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, గొట్టుపర్తి నాగభూషణరావు, సాయికుమార్, కేశగానీ వెంకటేశ్వర్లు, పోరండ్ల నెహ్రూ, భైరోజు శ్రీనివాసరచారి, నాగుబండి హన్మంతరావు, కోటగిరి రాము, కేశగాని నాగయ్యతో పాటు మండల తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఆర్ఐ సక్రు, మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ప్రముఖ సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్,దమ్మాలపాటి శివాజీ,పూజల శివకృష్ణ,సాయి, మండల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, రాజకీయ పక్షనేతలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :*

ఇటీవల మరణించిన కామేపల్లి మండలం టేకులతండా గ్రామానికి చెందిన రిజిస్ట్రర్ ఆఫీస్ ఉద్యోగి లకావత్ రాధాకృష్ణ నాయక్, గరిడేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భట్టు రాము మాతృమూర్తి భట్టు మంగి దశదిన కర్మలలో బుధవారం డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబాలను పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, భట్టు శంకర్, మేకల మల్లికార్జునరావు, బానోత్ నర్సింహానాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, రాయల ఉపేందర్, భట్టు నాను, గోపి, భట్టు రమేష్, భట్టు శ్రీను, వీరభద్రం, రాంబాబు, సక్కుబాయి, రాము తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## శ్రీనిధిలో ఘనంగా తల్లికి వందనం



*మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:*

ఆత్కూరు గ్రామంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో బుధవారం తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని






స్కూల్ కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా విలువలు కనుమరగువుతున్న తరుణంలో పాఠశాల దశనుంచే విద్యార్థులకు ఆప్యాయత, అనురాగం, విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హార్షం



*మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:*

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేయటాన్ని హర్షిస్తూ బుధవారం మున్నూరు కాపుసంఘం అధ్యక్షుడు ఆళ్ల కృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, దేవిశెట్టి వెంకయ్య,ఉమామహేశ్వరరావు, చేవెళ్ల శ్రీనివాసరావు, గుర్రం సురేష్, ఎడ్ల సాంబయ్య, మత్తీ నాగేశ్వరరావు, యననం కోటేశ్వరరావు, మందడపు రామారావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, సంగయ్య, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, ఆదిమూలం శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలకు ఆత్మీయ ఆహ్వానం



*కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:*
62వ జాతీయ కన్స్యూమర్ రైట్స్‌డే సందర్భంగా ఈ నెల 15వ తేదీన స్థానిక చాతకొండరోడ్‌లో ఉన్న ఓం శ్రీసాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరిగే వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు జిల్లా బాధ్యులు ఆహ్వానం పలికారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులను కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ శ్యాంకుమార్, వైస్ చైర్మన్ వాసంతి దతితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు తక్షణమే చెల్లించాలి



*కొత్తగూడెం అర్బన్, మార్చి 13 - ప్రభాతవార్త:*
పెండింగ్‌లో ఉన్న 8,9 నెలల వేతనాలు, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, లేదంటే పోరాటం ఉదృతం చేస్తామని తెలంగాణ మద్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అద్యక్షురాలు పద్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి విద్యాశాఖ సూపరింటెండెంట్ జ్యోతికి వినతి పత్రం అందించారు. జీతాలు బిల్లులు మే మొత్తం చేశామని, ఇంకొక బేరులో ఉన్నాయని, ప్రభుత్వం ఎప్పుడు బడ్జెట్ రిలీజ్ చేస్తే అప్పుడు డబ్బులు వస్తాయని, మేం మాత్రం ప్రభుత్వానికి పంపామని చెప్పారు. మద్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పది నెలల బిల్లులు జీతాలు కొన్ని మండలాల్లో ఏడు నెలలు ఆరు నెలలు పెండింగ్‌లో ఉన్న జీతాలు తక్షణమే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య, సుల్తానా, రామలక్ష్మి, వెంకట్, నర్సమ్మ, ఈశ్వరమ్మ, రాణి, నజీమా, అరుణ, అనసూర్య, క్రాంతి పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



*కొత్తగూడెం అర్బన్, మార్చి 13 - ప్రభాతవార్త:*
మాదిగలకు ప్రత్యేక మాదిగ కారోనపరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగలను చైతన్య పరుస్తున్న డాక్టర్ పిడమర్తి రవి ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సునీత, పద్మ, శిరీష, పవన్, కుమార్, రాజేందర్, గోపి పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక

*అశ్వాపురం,మార్చి13,ప్రభాతవార్త.*
గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2022.23సంవత్సరంలో మండలంలోని 24గ్రామపంచాయతీలలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం వారంరోజులుగా తనిఖీలు చేపట్టి బుధవారం మండలకేంద్రంలో ప్రజావేదిక నిర్వహించారు. జిల్లా డీఆర్‌డీఏ ఎపిడి హాజరయ్యారు.సామాజిక తనిఖీలలో మల్లెలమడుగు పంచాయతీలో అధికమొత్తంలో నిధులు దుర్వినియోగమయ్యాయని తనిఖీ బృందం వెల్లడించగా స్పందించిన ఎపిడి వారంరోజుల్లో జిల్లా బృందంచే రీ సర్వే చేపట్టి అవినీతికి పాల్పడినవారిపై శాఖాపరమైన చర్యలు చేపడతామని అవకతవకలు జరిగిన నిధులను రికవరీ చేపిస్తామని తెలిపారు.

## కార్పోరేషన్ల ఏర్పాటుతో ఆయా సామాజిక వర్గాల హర్షం



*చంద్రుగొండ, మార్చి 13 - ప్రభాతవార్త:*
ప్రభుత్వం పలు సామాజిక వర్గాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేయడంతో ఆయా సామాజిక వర్గాల్లో ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం చంద్రుగొండలో బాణసంచా కాల్చి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మున్నూరుకాపు మండల కమిటీ, ఆర్యవైశ్య సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు జరిగాయి. ఇంతకాలం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారోనపరేషన్లు ఏర్పాటు చేశారంటూ ప్రభుత్వం తీరును ప్రశంసించారు. మున్నూరుకాపు సంఘం మండల కమిటీ ఆద్వర్యంలో బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు సైదులు, మధు, శెట్టిపల్లి కృష్ణ, లంకా నర్సింహారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, జనార్ధన్, సంకా శంకర్, కృపాకర్‌లు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన మహిళా దినోత్సవ సంబురాలు




*చుంచుపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*
మండలంలోని గౌతంపూర్ పంచాయతీ ప్రగతి గ్రామ సమాఖ్య గ్రామ దీపిక పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాల్లో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, ఏరియా సేవా అధ్యక్షురరాలు మధురవాణి శాలెంరాజు, భవాని, సీపీఐ జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా, అమృత ఆస్పత్రి వైద్యులు బాబురావు, వైస్ ఎంపీపీ మల్లికార్జున్‌రావులు పాల్గొని మాట్లాడారు. స్త్రీ కుటుంబ భారాన్ని మోసూనత సర్వం త్యాగం చేస్తుందని, అంతటి గొప్ప మహిళలందరికీ మనసారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామనర్నారు. అమ్మంటే అంతులేని సొమ్మని, అది ఏనాటికి తరగని భాగ్యమని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. పలు రంగాల్లో రాణిస్తున్న మహిళా మణులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ, లావణ్య, సుమ, కాలం మరియా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోటి తలంబ్రాల కార్యక్రమం



*జూలూరుపాడు, మార్చి 13 - ప్రభాతవార్త:*
మండలంలోని జూలూరుపాడు గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం రామయ్య వారి కల్యాణ మహోత్సవానికి తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గోతి తలంబ్రాలు, ధర్మ జాగరణ జిల్లా ప్రముఖులు నాగేశ్వరరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులు, ఆలయ పూజారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధర్మజాగరణ, అంశకాలిన కార్యకర్త బడుగు వీరస్వామి, ఆలయ పూజారి నేరెళ్లకుంట శ్రీనివాస్ శర్మ, పెంటికల వీరబాబు, కొండం జోగారావు, తాళ్లూరి లక్ష్మయ్య, సాయిల రమేష్, గ్రామస్తులు సిరిపురపు వెంకటేశ్వరరావు, గుండెపిన్ని మధుసూధన్‌రావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.




## కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ వినతి



*కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీఆర్‌వోసీ ఉద్యోగుల ఆరోగ్యం, సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సూచనలతు కాలరీ మేనేజర్ నరసింహారావుకు ఐఎన్‌టీయూసీ నాయకులు వినతి పత్రం అందించారు. జేవీఆర్‌వోసీలో పనిచేసే ఉద్యోగుల కోసం క్వారీలో షెల్టర్లు ఏర్పాటు చేసి మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేఉయాలని, వర్క్‌షాప్ డంపర్ సెక్షన్‌లో వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలని, హెచ్‌ఈఎంఎంసెక్షన్‌లో డంపర్లు, శావల్స్ లాడర్ హ్యాండిల్స్ క్లాట్ ఏరానపరటు చేయాలని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బ్లాస్టింగ్ సమయం మార్చాలని, క్వారీలో దుమ్ము ధూళిని అరికట్టడానికి నూతనంగావాటర్ ట్యాంకర్లు తెప్పించి స్ప్రే చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13 - ప్రభాతవార్త:*
జిల్లా స్టూడెంటనస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ గత నెల 26వ తేదీన నలంద జూనియర్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి పదవ తరగతి ప్రతిభ పరీక్షలో (టాలెంట్ టెస్టు)లో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. తృతీయ బహుమతిని, మూడు కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన వారిలో ఎం.సాయి అవినాష్, విక్రాంత్‌బాబు, రిహాన్, భూమిక మక్కడ్‌లు ఉన్నారు. వీరిని ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్లు వితరణ



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*
ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణగా అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు పాల్గొనర్నారు. పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెంట్రీ బాక్సులు అందించడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, మెరుగు చింటు, ఉదయ్, కౌశిక్, శ్యాం, జయంత్ సాయి పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్యులలో ఎంతో మంది వెనుకబడిన వారు ఉన్నారని, వారి ఆర్థికంగా అభివృద్ధి పరుచుట కోసం సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి, గతకొన్ని సంవత్సరాల నుంచి పోరాడుతూనే ఉన్నామని కానీ గత ప్రభుత్వాలు ఏనాడూ మా గోడు పట్టించుకోవట్లేదు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 95 రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యుల కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల ఆర్యవైశ్యుల సంఘం పెద్దల సమక్షంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూరా శ్రీధర్, దారా రమేష్, గెల్లా జగన్నాథం, మోహన్‌రావు, చారుగుండ్ల వెంకట నాగేశ్వరరావు, మేళ్లచెరువు రమేష్, కూరా పవన్‌కుమార్, వందనపు రాము, వంకాయల సాయిప్రసాద్, తాటికొండ సంతోష్, ఉప్పలమదు, నాగరాజు,ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

### బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా సింగరేణి

### - విలేఖరుల సమావేశంలో డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్



కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతున్నామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త గనులు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగరేణి కార్పోరేట్ ఇల్లెందు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, కొత్తగూడెం ఏరియాలోని వీకే 7 ఓసీ, ఇల్లెందు ఏరియాలోని జీకేఓసీ, మరికొన్ని ఏరియాల్లో అనుమతుల ఆలస్యం వల్ల వెనుకబడినపనపటికీ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ముందే సాధించిన బొగ్గు గనులపై అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. వచ్చే ఏడాది అనుకున్న కొత్త ప్రాజెక్టులకు అనుమతులు తీసుకొని బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జీఎం పర్సనల్ బసవయ్య, హనుమంతరావులు పాల్గొన్నారు.

## మణుగూరులో నాటుకోళ్ల ఫారం ప్రారంభించిన పీవో

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 : యువత స్వశక్తితో ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని కొత్తకొండాపురం గ్రామంలో గిరిజన యువకుడు కోడి నాగరాజు ఏర్పాటు చేసుకున్న నాటుకోళ్ల ఫారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూడకుండా స్వశక్తితో తన కాళ్లపై నిలబడి సొంతగా వ్యాపారం చేసుకుంటూ పది మందికి ఉపాధి కల్పించడం అభినందనీయం అన్నారు. నిరుద్యోగ గిరిజన యువకుడు కోడి నాగరాజు తన స్నేహితులతో కలిసి రూ.16లక్షల వ్యయంతో సేంద్రియ పద్ధతిలో నూతనంగా నాటుకోళ్ల ఫారం ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం, ఇదే స్ఫూర్తితో మరికొందరూ నచ్చిన చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకుని జీవనోపాధి పొందాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, సబ్ ఇంజినీర్ లారెన్స్, పెసా చట్టం కో ఆర్డినేటర్ అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త: పాల్వంచ కేటీపీఎస్‌లో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను 5,6 దశల సీఈ ప్రభాకర్ బుధవారం ఆవిష్కరించారు. విద్యుత్ రంగ అభివృద్ధితో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవీ శ్రీనివాస్, సంజీవయ్య, రాంమోహన్, ఏడీఈ నాగయ్య, ఏడీఈ మసూద్, సుధాకర్, ఆర్టిజన్ సత్యనారాయణ, మధుసుధ పాల్గొన్నారు.

## అనుబోస్‌లో ప్రాంగణ నియామకాలు




పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త: స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్, డిప్లమా మెకానికల్ విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన సినర్జిమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ నియామకాల్లో కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నియామక ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ నుంచి సీఈవో రాజేష్ విచ్చేసి రాత పరీక్ష, ముఖాముఖి ఇంటర్వ్యూలను నిర్వహించారు. కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భరత్‌కృష్ణ, డీన్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, డిప్లమా ఇంచార్జి సుధీర్‌కుమార్, మెకానికల్ విభాగం అధిపతి నాగేంద్రబాబు, ప్లేస్‌మెంట్ విభాగం అధికారి క్రాంతికుమార్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

### - తక్షణ సాయం కోసం డయల్ 1930కి కాల్ చేయండి

### - జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి



జూలూరుపాడు, మార్చి 13 - ప్రభాతవార్త: మండలకేంద్రమైన జూలూరుపాడు ప్రధాన సెంటర్‌లో జూలూరుపాడు సర్కిల్ సీఐ ఇంద్రసేనారెడ్డి, జూలూరుపాడు ఎస్సై ఇరుగు జీవన్‌రాజ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల్లపై అవగాహన సదస్సును నిర్వహించారు. మండల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఇబ్బందులు జరిగినా ప్రజలు 1930 సైబర్ కాల్ సెంటర్‌ఫోన్ చేయాలని లేదా వెంటనే 100కి డయల్ చేయాలని సైబర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ దయానంద్, జూలూరుపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీకి నష్టం చేస్తే ఉపేక్షించం

పినపాక, మార్చి13, ప్రభాతవార్త: పార్టీకి నష్టం చేసే వారిని ఉపేక్షించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. పార్టీ కార్యకర్తలతో బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సూరెడ్డి తిరుపతిరెడ్డి (బుల్ రెడ్డి) అనే వ్యక్తి మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తినష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అక్రమాలకు పాల్పడిన కారణంగా తిరుపతి రెడ్డి (బుల్ రెడ్డి) అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. పార్టీ మండల అధ్యక్షుడనే కనీస మర్యాద, గౌరవం లేకుండా కార్యకర్తలతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఉంటే పార్టీకి నష్టం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.




## పాల్వంచ, ములకలపల్లి,

## టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం



ములకలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 9వ తరగతి విద్యార్థులు వారికి ఆల్ ద బెస్ట్ చెబుతూ మంచి ఉన్నత మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. తొలుత పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, మాజీ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు అభినందనీయం



ములకలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటన పట్ల ములకలపల్లి మున్నూరుకాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మేకల వెంకన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కార్పోరేషన్ కోసం మున్నూరు కాపులు ఎదురుచూశారని, కాంగ్రెస్ హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ఇది ఏర్పాటు కానుండం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సెనగపాటి సీతారాములు, సెనగపాటి రవి, బుగ్గారపు సత్యనారాయణ, పుష్పల చందర్‌రావు, సెనగపాటి అంజి, అయితా శేషగిరి, సీతయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో....

సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు అత్యం రాంబాబు ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యులు మరింత అభివృద్ధి చెందుతారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు అద్దంకి రమేష్, బిక్కుమళ్ల సుధాకర్, పద్దం బుజ్జి, బిక్కుమళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

పినపాక, మార్చి 13, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాలకు కొండంత అండగా ఉంటుందని శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రైతు వేదికలో బుధవారం 36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆ పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ కొండంత అండగా నిలుస్తున్నాడని అన్నారు ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. కనీసం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకొచ్చి సామాజిక గౌరవం ఇస్తున్నారని అందుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్య నారాయణ, ఎంపిడిఒ రామకృష్ణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులదే



- డీఈవో వెంకటేశ్వరచారీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టి బాధ్యత వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారీ అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులలో పరీక్షల ఒత్తిడిని అధిగమించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో డీఈవో పాల్గొని మాట్లాడారు. పిల్లలు పరీక్షలను ఒత్తిడితో కాకుండా సంతోషంగా రాయాలని, పరీక్షా ఫలితాలే జీవితం కాదని, ఎంతో జీవితం ముందుందని, దీన్ని గుర్తించి పిల్లలను వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదులు, సతీష్‌కుమార్, అనానమణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ తైక్వాండో పోటీల్లో పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. 5వ తరగతి చదువుతున్న కర్నాటి ప్రణవి ఈ నెల 10వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించిన ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనపర్చినందుకు విద్యార్థినిని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**కొద్ది రోజుల్లోనే పట్టణాన్ని సమగ్రాభివృద్ధి చేసుకుందాం**

**రూ.4.95 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు**

కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త: ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పదిహేను వార్డుల్లో రూ.4.95 కోట్ల డీఎంఎఫ్, 14వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బస్సు షెల్టర్లు, పార్కు టెన్నిస్ కోర్టు, కల్వర్టులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో దశల వారీగా నిధులు మంజూరు చేయించుకొని అభివృదిద చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, చైర్‌పర్సన్ సీతాలక్ష్మీలు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రఘునాథపాలెం, మార్చి13, ప్రభాతవార్త:- కోయచలక గ్రామంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం గొర్రె రాధా కొత్తపల్లి వెంకటలక్ష్మికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం ఎంపిపి గౌరి, ఎమ్మార్వో వెల్సన్, పిఏసిఎస్ చైర్మన్ తాత రఘురాం, మండల నాయకులు మలీదు, జగన్, ఎండపల్లి సత్యం, దీర్చాల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌గౌడ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ మేళ్ల చెరువు రాంప్రసాద్, అమరం అప్పారావు, మేళ్ల చెరువు భద్రయ్య, లక్ష్మీనారాయణ, బలుసుపార్టీ నాగేశ్వరరావు, శేషయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ టోర్నమెంట్‌లో కేటీపీఎస్ ఏడో దశ విజయం



పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో జరిగిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కేటీపీఎస్ ఏడో దశ క్రీడాకారులు మంచి ప్రతిభ కనపర్చి ట్రోఫీలను అందుకున్నారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు భూపాలపల్లి కేటీపీపీలో ఈ పోటీలు జరిగాయి. వీరిని సీఈ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు ఇవ్వగలమని అన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి ట్రోఫీలను కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు యుగపతి, శేఖర్, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అటకెక్కిన బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులు

**8ఏళ్ళుగా నిలిచి పోయిన అభివృద్ధి**

**ఇరిగేషన్, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమా...**

**బీటలుతో పగుళ్ళు పడ్డ బతుకమ్మఘాట్ సిమెంట్ పనులు**

**జిల్లా కలక్టర్ ఆదేశాలు భేఖాతర్ చేసిన అధికారులు**

**పర్యాటకంకు నోచుకోని బాలసముద్రం చెరువు**

**తుమ్మల కన్న 'కల' నెరవేరేనా....**

నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులు అటకెక్కాయి. ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై అభివృద్ధి పనులకు 'తూట్లు' పొడిచారనే ఆరోపణలు బాగా విన్పిస్తోన్నాయి. బాలసముద్రం చెరువు అభివృద్ధి, మినిట్యాంక్ బండ్ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించినప్పటికి పనులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఎనిమిదేళ్ళుగా బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. పనులలో నాణ్యత కొరవడింది. బతకమ్మ ఘాట్ సిమెంట్ నిర్మాణ పనులు పగుళ్ళు పడి బీటలు వద్దాయి. గతంలో రెండు పర్యాయాలు బాలసముద్రం చెరువు అభివృద్ధి పనుల తీరును పరిశీలించిన జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇరిగేషన్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్‌లను పిలవాలని స్వాక్షాత్తు జిల్లా కలక్టర్ ఆదేశించినా, ఆఆదేశాలను అధికారులు భేఖాతర్ చేసారు. బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులు 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే అన్న చందంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో అప్పటి రాష్ట్ర మంత్రి హోదాలో తుమ్మల నాగేశ్వరరావు ఎంతో సదుద్దేశ్యంతో ఇక్కడి బాలసముద్రం చెరువును మిని ట్యాంక్ బండ్‌గా నిర్మించాలని కన్న కలలు 'కల' గానే మిగిలిపోయింది. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2016లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు, మన చెరువు - మిషన్ కాకతీయ పథకం క్రింద నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్ధస్థూపం వద్ద గల బాలసముద్రం చెరువు నందు వివిద అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టేందుకు గాను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధిశాఖ ద్వారా దాదాపు రూ.874.50 లక్షలు నిధులను అప్పటి రాష్ట్ర రోడ్లు,భవనాలశాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాంతంను పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎంతో పట్టుదలతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు మంజూర్ చేయించారు. 2016 మే 21వ తేదీన బాలసముద్రం చెరువుకు మంజూరైన నిధులతో చేపట్టనున్న చెరువు అభివృద్ధి, మరమ్మత్తులు, మినిట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేసారు. ఈ నిధులతో బాలసముద్రం చెరువు కట్టను ఎత్తుగా పెంచి పటిష్టం చేయడం, కట్టపైన సిసిరోడ్డు వేయడం, చెరువు లోతును పెంచడం, జంగిల్ క్లియరెన్స్ చేయడం, బతుకమ్మ ఘాట్‌ను నిర్మాణం చేయడం వంటి తదితర నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది. చెరువు కట్ట ఎత్తు పనులు కేవలం మొక్కుబడిగా సాగాయి. చెరువు సిల్ట్ తొలగించి, లోతు పెంచడం, జంగిల్ క్లియరెన్స్



పనులు తూతూ మంత్రంగా సాగాయి. మొక్కుబడిగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు నాణ్యత కొరవడింది. బతుకమ్మ ఘాట్ సిమెంట్ మెట్ల నిర్మాణ పనులు బీటలు పడి పగుళ్ళు బారాయి. అయినా, ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇక్కడి బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గతంలో వచ్చిన జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఇరిగేషన్ అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే కాంట్రాక్టర్‌ను తొలగించి, పనుల కోసం కొత్త టెండర్‌లను పిలవాలని ఆదేశించి ఏళ్ళు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు, అంటే పరిస్థితి ఏమిటో అవగతం అవుతోంది. బాలసముద్రం చెరువు క్రింద సుమారు 600 ఎకరాల ఆయకట్టు సాగు అవుతోంది. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపం ప్రక్కనే బాలసముద్రం చెరువు ఉండటం వలన ఈ చెరువులో పర్యాటకులు విహరించేందుకు బోట్ సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందనే 'అమాత్యుల' లక్ష్యం నెరవేరకుండానే పోయింది.

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనులు నిలిచి పోయాయి**

**-నీటిపారుదలశాఖ డిఈ మన్మధరావు వెల్లడి**

బాలసముద్రం చెరువు అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలననే నిలిచి పోయాయని నీటిపారుదలశాఖ నేలకొండపల్లి డిఈ మన్మధరావు స్థానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. కొంత పనులు జరిగాయని, అయిన పనుల బిల్లులు తీసుకునేందుకు గాని, మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కూడా కాంట్రాక్టర్ రావడం లేదని ఆయన చెప్పారు. తమ ఇరిగేషన్‌శాఖ అధికారుల పై జరిగే ఆరోపణలు అన్ని అవాస్తవం అని ఆయన ఖండించారు. బాలసముద్రం చెరువు పనుల విషయమై నీటిపారుదలశాఖ ఈఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలసముద్రం చెరువు పనుల పై విజిలెన్స్ శాఖ నివేదిక







# ఆగస్టు 15 నాటికి వైరాకు గోదావరి నీళ్లు...

## లింకు కెనాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రులు

## నాలుగు నెలల్లో 1.20లక్షల ఎకరాలకు సాగునీరు

## భద్రాద్రి రాముని సన్నిదిలో సీఎం చేసిన వాగ్దానం నెరవేరింది

## వైరా సభలో మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:- వచ్చే ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్‌లోకి వస్తాయని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మూడు రోజుల క్రితం భద్రాద్రి రాముని సన్నిదిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైరా రిజర్వాయర్‌కు సీతారామ లింక్ కెనాల్ ఇస్తామని చేసిన వాగ్దానం కార్యరూపం దాల్చిందని మంత్రి పేర్కొన్నారు. వైరా లింకు కెనాల్‌కు రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక ఇందన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ, పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. బుధవారం వైరాలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వైరా రిజర్వాయర్ కుడి కాల్వ లాకులు వద్ద శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చీకటిపడుతున్నందున సభలో ప్రసంగించే సమయం లేకపోవడంతో వారు శంకుస్థాపన చేయగానే బయలుదేరి హైద్రాబాద్‌కు వెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం భద్రాచలంలో ఇచ్చిన హామీ మేరకు వైరా రిజర్వాయర్‌కు లింక్ కెనాల్ మంజూరు చేయడం, యుద్ద ప్రాతిపదికన నిధులు మంజూరు చేయడం అన్ని జరిగిపోయాయ మంత్రి తెలిపారు. లింక్ కెనాల్ పూర్తి అయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికి తిమ్మరావుపేట ప్రాంతం నుంచి వైరా రిజర్వాయర్‌లోకి వచ్చే నిమ్మవాగులోకి సీతారామ లింకు కెనాల్ నుంచి నీరు విడుదల చేయాలని మంత్రి సూచించారు.

**1.20లక్షల ఎకరాలకు వెంటనే సాగునీరు లభించనుంది-**

రానున్నమూడు, నాలుగు నెలల్లోనే గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ లోకి రప్పించడం ద్వారా లక్ష 20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ లింకు కెనాల్ వల్ల భట్టి విక్రమార్క ప్రాంతానికే అత్యధికంగా మేలు జరుగుతుందని ఆయన అన్నారు. తిమ్మరావుపేట సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలోకి గోదావరి జలాలను అనుసందానం చేయడం ద్వారా ఆ నీరు కల్లూరు దాటిన తర్వాత మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర ప్రాంతంలోని అత్యధిక ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇదే కాల్వ సీతారామ ప్రాజెక్టు నుంచి లింక్ కాలువ పాలేరు వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, నాగార్జున సాగర్ నిండిన, నిండకపోయినా, ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఆయకట్టు పూర్తిగా దాదాపు పది లక్షల ఎకరాలు పుష్కలంగా పంటలు పండుతాయి అని తుమ్మల పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు గోదావరి జలాలను అందించడం తన జీవిత లక్ష్యం అని తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు.

**జూన్ నాటికి రిజర్వాయర్‌లోకి నీళ్లు వచ్చే పనులు పూర్తి చేయాలి -**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ నాటికి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌లోకి నింపుకునే కార్యక్రమం జరుగుతుందని అయితే నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుంటూ జూన్ 15 నాటికే పనులు పూర్తి చేయాలని తుమ్మల ఆదేశించారు.

**రూ.75కోట్లు నిధులు ఇస్తే సత్తుపల్లి టన్నెల్ కూడా పూర్తవుతుంది-**

రూ.75కోట్లు విడుదల చేస్తే సత్తుపల్లి ప్రాంతంలో ఉన్న టన్నెల్ పనులు కూడా పూర్తవుతాయని, తద్వారా ఆ ప్రాంతంలోని ఆయకట్టు మొత్తానికి గోదావరి జలాలు వస్తాయని తుమ్మల తెలిపారు. ఖచ్చితంగా ఆ నిధులు విడుదల చేయించే ప్రయత్నం జరుగుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్‌కు తుమ్మల హామీ ఇచ్చారు. వైరా లింక్ కెనాల్‌కు సంబంధించి అన్ని రకాల అనుమతులు వచ్చాయని, నిధుల మంజూరి కూడా జరిగిపోయిందని, ఇక పనులు ప్రారంభించి మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయడమే తరువాయి అని ఆయన అన్నారు. గురువారం పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో ముగ్గురు మంత్రులు వెంటనే హైద్రాబాద్ వెళ్ళాల్సి వచ్చిందని అందుకే సభకు హాజరు కాలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం జరిగే అత్యవసర సమావేశంలో తాను కూడా పాల్గొనాల్సి ఉందని వారు తెలిపారు. లింక్ కెనాల్‌కు సంబంధించిన అంశాలు హాజరైన వేలాది మంది రైతులకు ప్రజలకు తెలియజేయాల్సి ఉండటంతో తాను సభకు వచ్చినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ సభలో సత్తుపల్లి ఎమ్మెల్యేతో పాటు వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ జడ్పిటిసి కనకదుర్గ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ మార్కెఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# 25వడివిజన్‌లో ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన ప్రజలు



కార్పొరేషన్, మార్చి13, ప్రభాతవార్త: 10రోజులుగా మున్సిపల్ నీటి సరఫరా నిలిచిపోయిందని ఆరోపిస్తూ 25వ డివిజన్ గాంధీపార్క్ ప్రాంతం వద్ద డివిజన్ ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్ మీదకు వచ్చి నిరసన తెలియజేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు ఈ విధంగా జరగలేదని అన్నారు. మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. తాగునీరు లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నీటి ఎద్దడి మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# 20న జరిగే గిరిజన హక్కుల గర్జన సభను జయప్రదం చేయండి

-భూక్య వీరభద్రం



కార్పొరేషన్, మార్చి13, ప్రభాతవార్త:- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈనెల 20న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని వేలాది మంది గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్‌లో గిరిజన సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం భూక కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు అవకాశం కల్పించి బిజెపిని గద్దె దించడంలో గిరిజనులు కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠాను నాయక్ స్ఫూర్తితో భూపోరాటాలు, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం గిరిజన సంఘం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర గిరిజన హక్కుల సదస్సుకు తెలంగాణ యావత్ గిరిజన ప్రజలు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మూడ్ గన్యా నాయక్, బానోతు బన్సీలాల్, భూక్య నాగేశ్వరరావు, గుగులోత్ బాలు నాయక్, ధర్మ, రవితేజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థిని అభినందించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 13, ప్రభాతవార్త:- జాతీయ తపాలా శాఖ నిర్వహించిన ధాయ్ ఆకార్ లెటర్ రైటింగ్ కాంపెయిన్‌లో భాగంగా ఎన్వొలెప్ లెటర్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బి.ఆరాధ్యకు ఖమ్మం సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఆమెకు రూ.25000 నగదు బహుమతి ప్రశంసాపత్రం అందుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి బహుమతులు మరెన్నో గెలుచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ విద్యాసంస్థల డైరెక్టర్ యర్రగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్‌వో కాట్రగడ్డ మురళీ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తాఫా, ఆశోక్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను వసూలు కేంద్రాలను సందర్శించిన కమీషనర్



కార్పొరేషన్, మార్చి13, ప్రభాతవార్త: నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్ను వసూలు కేంద్రాలను బుధవారం కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శసురభి అధికారులతో కలిసి పర్యటించారు. ఆస్తిపన్నులు ఏ డివిజన్‌లో ఉన్నాయో ఎంత మంది ట్యాక్సీ కట్టాల్సి ఉంది టాప్20లో ఎంతమంది ఉన్నారు అనేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా టాప్20లో ఉన్న బకాయి దారుల గృహాల దగ్గరికి వెళ్లి అక్కడి వారితో సాధ్యమైనంత త్వరగా పన్ను బకాయిలను కట్టాలని ఇంటి యజమానులకు చెప్పారు. సంబంధిత బిల్ కలెక్టర్, ఆర్‌వోలను ఎక్కువగా ఉన్న భవనాల దగ్గరకు తరువుగా వెళ్లి పన్నులు వసూలు చేయాలని చెప్పారు. అదే విధంగా ఇంటి పన్నుతో పాటు పంపు పన్నులు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. గాంధీచౌక్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ భవనాలకు ఎంత ఆస్తిపన్నులు ఉన్నదనేది చూసి ఎక్కువగా ఉన్నటువంటి భవన యజమానులతో మాట్లాడి వారి పన్నులు త్వరగా చెల్లించాలని చెప్పారు. గాంధీచౌక్‌లో దుకాణాలు, అన్నింటికి ట్రేడ్ లైసెన్స్ కడుతున్నారా లేదా అనేది చూశారు. ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలు ఎన్ని ఉన్నాయో అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రేడ్ లైసెన్స్ ఉన్న దుకాణాదారులందరు రెన్యూవల్ చేసుకున్నారా లేదా అని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రెం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# ఆడిట్ సకాలంలో నిర్వహించడం అభినందనీయం

**-మణుగూరు ఏరియా**

**డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఆడిట్ ప్రక్రియ సకాలంలో నిర్వహించడం అభినందనీయం అని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఆడిట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏరియాలో



1961 మంది ఉద్యోగులకు రావాల్సిన ఇంక్రిమెంట్‌పై రీజినల్ ఇంటర్నల్ ఆడిట్ విభాగం కొత్తగూడెం వారు ఈ నెల 13 నుండి 15 వరకు ఆడిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆడిట్ నివేదికలో వచ్చిన తప్పు ఒప్పులు సరిచేసి కంప్లైంట్ రిపోర్ట్ సకాలంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు సింగు శ్రీనివాస్, నాగేశ్వరరావు, జయరాజు, పాండే, కళాదేవి, యశశ్విని, మధుసూదన్, వీరభద్రం, సుభాని పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-విద్య వల్లనే ఉన్నత స్థానం సాధ్యం**

**-మణుగూరు జడ్పీ గర్ల్స్ హైస్కూల్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు జడ్పీ గర్ల్స్ హై స్కూల్ వార్షికోత్స వం అండ్ కాంప్లెక్స్ స్థాయి టీఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యం అన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వర్ణజ్యోతి, లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, ప్రసిడెంట్ పూర్ణచందర్‌రావు, కార్యదర్శి మీరాహుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిక్ సెలూన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*



మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనిక్ హెయిర్ సెలూన్ షాపును బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, శివసైదులు, కూచిపూడి బాబు, కుంజా నాగేశ్వరరావు, తరుణ్‌రెడ్డి, సౌజన్య, కేశవరెడ్డి, సాంబ, అబ్దుల్లా, షాపు నిర్వాహకులు జంపాల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*అశ్వాపురం,మార్చి13,ప్రభాతవార్త.*



ఈ నెల16న మణుగూరు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ జి అశోక్‌రెడ్డి తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ పిటీ కేసులు రాజీపడే కేసులు వున్న కక్షిదారుల కేసులు నేటినుండి 16వ తేదీవరకు కొంత ఫైన్ కట్టించుకొని కేసును తీసివేస్తారని తెలిపారు.రాజీ మార్గమే రాజమార్గమని రాజీ పడేవారు స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

## బీటీపీఎస్ క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) క్రీడాకారులను బుధవారం స్థానిక బీటీపీఎస్ కార్యాలయంలో సీఈ బి.బిచ్చన్న అభినందించారు. ఇటీవల కేటీపీపీ చెల్పూర్ నందు జరిగిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ క్రికెట్ టోర్నమెంట్‌లో బీటీపీఎస్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నర్సింహారావు, అసిస్టెంట్ కమాండెంట్ బాబురావు, డీఈలు సత్యనారాయణ, మురళీకృష్ణ, జట్టు సభ్యులు ఉదయ్‌కిరణ్, అశోక్‌రెడ్డి, కార్తిక్, హేమమూర్తి, రమేష్, గోపాలకృష్ణ, అనిల్‌కుమార్, ప్రేమ్, సంపత్, వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రవీన్, భరత్, నవీన్, రాయ్‌సాబ్, రవి, నాగేశ్వరరావు, రాజబాబు, సురేష్, సంతోష్‌రెడ్డి, గని, రాజశేఖర్, మహేష్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గేమ్స్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలోబుధవారం ఎన్‌వైకే తరుపున గేమ్స్ నిర్వహించారు. కబడ్డీ, ఖో ఖో, టగ్ఆఫ్‌వార్, రన్నింగ్ వంటి గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, అనిల్‌కుమార్, ఖరీమ్, నాగిరెడ్డి, అశోక్, రామతిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించిన వేళ

*అశ్వాపురం,మార్చి13,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంటలో మతిస్థిమితం లేక తన బాధను ఎవరికీ చెప్పుకోలేక నాలుగురోజులుగా మాసిన బట్టలతో చింపిరిజుట్టుతో నెల్లిపాకబంజర స్టేజీ వద్దవున్న బల్లపై వుంటున్న వ్యక్తిని చూసి చలించిన మిట్టకంటి రాంరెడ్డి మాదిరెడ్డి వెంకటరెడ్డి మేడిపల్లి రాజేష్ జంపాల ఉపేందర్ మేడిపల్లి సురేష్ అతడిని చేరదీసి జుట్టు కత్తిరించి స్నానం చేయించి నూతనదుస్తులు అందజేసి ఆదుకున్నారు.వేషధారణ మారడంతో అతడు యువకుడిలా కనబడటంతో పాటు వచ్చీరాని హింది మాట్లాడుతుండటంతో కలకత్తా వాసిగా గుర్తించారు.బాధితుడు వివరాలు తెలియజేస్తే అతడిని స్వగ్రామం చేర్చేపనిలో పడ్డారు పైన తెలిపిన మనసున్న మహారాజులు.



## నేడు బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం,మార్చి13,ప్రభాతవార్త.*

మండలంలో గురువారం ఉదయం 10గంటలకు రెండు బిటి రోడ్ల నిర్మాణానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తెలిపారు.వెంకటాపురం నుండి మామిళ్ళవాయి వరకు మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆనందాపురం వరకు రెండు బిటి రోడ్లు నిర్మించనున్నారు.శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల గ్రామనాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పేద కుటుంబాలకు 'కల్యాణలక్ష్మి' వరం

**ఎమ్మెల్యే పాయం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కల్యాణ లక్ష్మి పథకం నిరుపేదల పాలిట వరంగా మారిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు..బుధవారం మండల కేంద్రంలో తహశీల్దార్ నాగాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుహాజరయ్యారు.ఈ స ందర్భంగా 25 మంది లబ్ధి దారులకు మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కాంగ్రెస్‌పార్టీ పథకాలు పేద కుటుంబాలకు వరం అని ఆయన అన్నారు.అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహోత్సవాలు

**-సింగరేణి డైరెక్టర్లు ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం సింగరేణి సంస్థ డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావులు సతీసమేతంగా బ్రహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులు ఎం.నర్సి రెడ్డి, వెంకటరమణ, లక్ష్మీపతిగౌడ్, టి.వీరభద్రరావు, శ్రీనివాసాచారి, రాంబాబు, వీరభద్రులు, రవీందర్, డాక్టర్ శేషగిరిరావు, సీహెచ్ శ్రీనివాస్, షబ్బీరుద్దీన్, ఆలయ కమిటీ సభ్యులు, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవాడలు చీకటిమయం..దొంగల భయం

**-కార్మికవాడలో దొంగలభారి నుంచి కాపాడండి-భారీవృక్షాలతో క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి -వీధిదీపాలు లేక చీకట్లోనే కార్మికవాడలు -కోతులకు కాపలాదారులుగా ఉండాల్సిన పరిస్థితి**





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కార్మికవాడలు సాయంత్రమైతే చాలు చిమ్మచీకట్లో మగ్గుతున్నాయి..వీధి దీపాలు లేక సాయంత్రం వేళ ఆరబయటకు రావాలంటేనే ఆందోళన చెందుతున్నాము..కార్మికవాడల్లోని భారీ వృక్షాలు ఎప్పుడు క్వార్టర్లపై కూకటివేళ్లతో కూలబడతాయోనని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాము..ఇక రాత్రుల సమయంలో కార్మికవాడల్లో అపరిచిత వ్యక్తుల సంచారం తీవ్రతరం కావడం..అసాంఘీక కార్యకలాపాలకు కార్మికవాడల ప్రాంతాలు అడ్డాగా మారుతుండటం బాధాకరం..ఇక దొంగతనాలతో కార్మిక కుటుంబాలు రాత్రుళ్లు భీతిల్లిపోతున్నారు.. కోతుల బెడదతో ఇళ్లకు తాళాలు వేసినట్టు తలుపులు బిగించుకుని కాపలాదారులుగా ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యలన్నింటి నుంచి మమ్మల్ని కాపాడండి మహో ప్రభో అంటూ సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే కార్మికవాడకు చెందిన కార్మిక కుటుంబాల మహిళలు వేడుకుంటున్నారు. బుధవారం జేకే కార్మిక వాడలోని సింగరేణి క్వార్టర్లలో నెలకొన్న సమస్యలను పడుతున్న ఇబ్బందులను కార్మికకుటుంబాలు జీఎం కార్యాలయానికి తరలివెళ్లి అదికారులకు విన్నవించుకున్నారు. కార్మికవాడలో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను డీజీఎం పర్సనల్ మోహన్‌రావుకు వినతి పత్రం అందజేసి వివరించారు. కార్మికవాడలో నిత్యం చోటుచేసుకుంటున్న దొంగతనాలతో ఎప్పుడు ఎవరింట్లోకి దొంగలు చొరవబడతారోనని భీతిల్లిపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కార్మిక వాడలోని భారీ వృక్షాలతో ఇప్పటికే ప్రహారీగోడలు నేలమట్టమవుతున్నాయని, కొన్ని వృక్షాలైతే క్వార్టర్లపైకి చేరి ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా జీవిస్తున్నామన్నారు. కార్మికవాడల్లో వీధిదీపాలు లేకపోవడంతో సాయంత్రమైతే చాలు భయటకు వెళ్లేందుకు భయం..భయంగా ఉంటుందని తెలిపారు. కార్మికవాడలోని చుట్టుపక్కల ప్రాంతాలు పలువురు మందుబాబులకు అడ్డాగా మారాయని, అసాంఘీక కార్యకలాపాలు కొనసాగిస్తూ తెల్లవార్లు కార్మికవాడల్లో చక్కర్లు కొడుతున్నారని పేర్కొన్నారు. ఇక కోతులబెడదను వర్ణించలేమని గుంపులుగా కార్మికవాడల్లో చేరి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. కోతులబెడదకు ఇళ్లకు తలుపులు బిగించుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఏమాత్రం తలుపులు తెరిచిఉన్నా ఇండ్లలోకి చొరబడి నానారభస చేస్తున్నాయని అన్నారు. ఇక పిల్లలు స్కూల్స్‌కు వెళ్లివచ్చే క్రమంలోను కోతలు వెంటబడుతుండటంతో పిల్లలు ఆరుబయట ఆడుకునేందుకు సైతం జంకుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కార్మికవాడలో కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రద్ధపెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాత్రి సమయాలలో కార్మికవాడల్లో పెట్రోలింగ్‌లు నిర్వహించి కార్మికకుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఆర్యవైశ్యుల ఎన్నికల్లో ఆరుగ్యారెంటీలు..!

**-సాధారణ ఎన్నికలను తలపించే విధంగా హామీలు-ఎన్నికల సాక్షిగా ఆర్య'వైశమ్యాలు' -ఏకగ్రీవానికై రాజకీయ జోక్యాలు..?**






ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కల సంఘాల ఎన్నికల్లోనూ రాజకీయపార్టీల వలె పోటీదారులు హామీలను గుప్పిస్తున్నారు..ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎవరికి వారు పావులుకదుపుతున్నారు. రాజకీయ పార్టీలకు ఏమాత్రం తీసిపోకుండా ఆర్యవైశ్య కులసంఘం ఎన్నికల్లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వలె ఆరుగ్యారెంటీలంటూ ఏకంగా కరపత్రాలను ప్రచురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇల్లెందు మండలం ఆర్యవైశ్య మండల ఎన్నికలు ఈ నెల 17వ తేదీన జరగనున్న నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కులసంఘంలో వర్గపోరుతో వైశమ్యాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయనే చెప్పొచ్చు. ఒకరు ఏకంగా నన్ను గెలిపిస్తే ఆరుగ్యారెంటీలు పక్కా అంటూ అభయం ఇస్తుండగా మరోవైపు పోటీలో ఉన్న ప్రత్యర్థి తనదైన శైలిలో సాధారణ ఎన్నికల తరహాలో ప్రచారం నిర్వహిస్తుండటం గమనార్హం. ఆరు గ్యారెంటీలలో అధిక శాతం ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన విద్యార్థులకు భారీగా హామీలను గుప్పించారు. ఆర్థిక సహాయంతోపాటు, ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు శిక్షణ పొందాలనుకునే వారికి ఆల్‌ఫ్రీ అంటూ ప్రకటించడం గమనార్హం. ఇక ఆర్యవైశ్యకుటుంబాలకు చెందినవారెవరైనా చనిపోతే అన్నితామై ముందుంటామని అంతిమసంస్కారాలు పూర్తయ్యాక భోజనాలు ఏర్పాటు చేస్తామంటూ పేర్కొనడం చెప్పుకోదగ్గ విషయం. ఇక మరో అభ్యర్థి తనకున్న పలుకుబడితో రాజకీయచతురతను చూపిస్తూ సంఘంలోని పెద్దలతో, ప్రముఖులతో మాట్లాడుతూ ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కులసంఘం ఎన్నికల్లో రాజకీయ జోక్యంపై ప్రత్యర్థి సైతం కులబాంధవులకు వివరిస్తూ భవిష్యత్తులో ఇబ్బందులను ఎదుర్కొంటామంటూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఇటీవలే సంఘం సత్రం నిర్మాణానికి సంబందించి ఇరువర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడంతో పాటు గలాటా వరకు వెల్లడం ఆర్యవైశ్యుల్లో వైశమ్యాలపై పలువురు కులబాంధవులే ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. నిన్న మొన్నటి వరకు ఐక్యతతో ముందుకెళ్లిన ఆర్యవైశ్యులు నేడు ఎన్నికల పేర వైశమ్యాలను పెంచుకుని అనైక్యతవైపు అడుగులు వేయడం సరైంది కాదని ఆర్యవైశ్య కుటుంబాలు పేర్కొంటున్నాయి. ఈ నెల 17 ఆదివారం జరిగే ఎన్నికలు ఆర్యవైశ్యుల్లో ఉత్కంఠను రేకిస్తున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు.

# బదిలీపై వెలుతున్న కేఓసీ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌కు సన్మానం

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త13: కోయ్యగూడెం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు అధికారి విధులు నిర్వహించి బుధవారం కొత్తగూడెం ఏరియా జేవిఆర్ ప్రాజెక్టుకు బదిలీపై వెలుతున్న ఎన్‌విఆర్ ప్రహ్లాద్‌ను జీఎం కార్యలయంలో జీఎం జాన్ ఆనంద్ తోపాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు. ఈ సందర్భంగ కోయ్యగూడెం ఓపెన్ కాస్టుఅభివృద్ధికి అయన చేసిన కృషిని ఈ సందర్భంగ కోనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం...



ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త13: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసీల అభివృద్ధిని కాంక్షిస్తు ప్రత్యేక కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి వాటికి నిధుల కేటాయించి బిసీల అభివృద్ధికి పునాధివేవటం హర్షించదగ్గ విషయమని పద్మశాలి కులసంఘం నాయకులు అన్నారు.బుధవారం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారయణఅధ్యక్షతన నిర్వహించిన ఓ సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ,.రెండు రోజుల క్రితం జరిన బహిరంగ సభలో పద్మశాలి కుల సంఘానికిప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న ప్రటించటం పట్ల ఇల్లందు పద్మశాలి సంఘం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలోఏ ముఖ్యమంతి ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని గత పాలకులకు భిన్నంగ అందరి అభివృద్ధిని కాంక్షిస్తు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం గొప్పదన్నారు.పద్మశాలి కుటింబికులు కాంగ్రెస్‌కు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. సమావేశంలో సంఘం ప్రదాన కార్యదర్శి దోమల మహేశ్వర్,ఉపాధ్యాక్షుడు సిరిమల్ల రాజు,ఆడెపు నరసింహారావు,గోచికొండ సంజీవ్‌రావు,సిరిమల్ల నాగరాజు,మామిడి రమాకాంతం,సిరిమ్ల రమేష్,జోగు సతీష్,వెంకటరాజు,రాహుల్,రాజేష్,ఈశ్వర్,రాధాకృష్ణ తదితరలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త13: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యులకు అభివృద్ధిని కాంక్షిస్తు ప్రత్యేక కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి వాటికి నిధుల కేటాయించి అభివృద్ధికి పునాధివేవటం పట్ల ఆ కులసంఘం నాయకులు బుధవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భరం సంఘం నాయకులు మాట్లాడుతూ,.రెండు రోజుల క్రితం జరిన బహిరంగ సభలో పద్మశాలి కుల సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న ప్రటించటం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలో ఏ ముఖ్యమంతి ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని గత పాలకులకు భిన్నంగ అందరి అభివృద్ధిని కాంక్షిస్తు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం గొప్పదన్నారు.ఆర్యవైశ్య కుటింబికులు కాంగ్రెస్‌కు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వపల్లి రాధాకృష్ణ,రాచర్ల వెంకటేశ్వర్లు,గౌరిశెట్టి కృష్ణ(మాయ కృష్ణ)చంద్రశేఖర్, నాగేశ్వరరావు,రాజు,వాసు,పసుమర్తి లక్ష్మన్‌రావు,విజ్ఞన్,నగేష్,పుల్లారావు, విజయకుమార్, వెంకన్న,రమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్‌డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : టీడీపీ

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త13:



ఎన్నిక సమయంలో హడావుడిగా బస్‌డిపోను ప్రారంభించి లబ్ధిపొందాలనుకున్న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ చేసిననిర్వాకానికి నేడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పండుతున్నారని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆరోపించారు.బుధవారం అయనవిడుదల చేసిన ఓ ప్రకటనంలో ఇల్లందు బస్‌డిపోలో నెలకొన్న సమస్యలు,ప్రయాణికుల ఇక్కట్లను పేర్కొన్నారు.ఈ సమస్యలను గుర్తి పరిష్కరించాలనినేటి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.ఇదిఇలా ఉండగ ఎమ్మెల్యే కోరం కనకయ్య డిపోను సందర్శించి డిపోలో నెలకొన్న సమస్యలను పరిశీలించిప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు.

# ఓటు నమోదుపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

**బూత్‌స్థాయి ఏజెంట్‌లను నియమించుకోవాలి**

**రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులతో అదనపు కలెక్టర్**





*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

18 సంవత్సరాల వయసు నిండి ఓటు లేని వారికి ఓటు నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ), నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో తహశీల్దార్ కృష్ణప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు ఉన్నా, మరణించిన వారి ఓట్లు ఉన్నా గుర్తించినట్లయితే ఫారం7 ద్వారా బూత్‌స్థాయి అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏమైనా సవరణలు ఉంటే ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కొరకు దివ్యాంగులకు, 85సంవత్సరాల వయో వృద్ధులకు ఇంటివద్దే ఓటుహక్కు వినియోగించు కోవచ్చున్నారు. ఎమ్మెల్సీ ఓటుహక్కును 01.11.2020 నాటికి డిగ్రీ పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని, బూత్‌స్థాయి ఏజెంట్‌లను పార్టీ ప్రతినిధులు నియమించుకోవాలన్నారు. అదే విధంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 87శాతం ఓటింగ్ నమోదు కాగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 90శాతం నమోదు అయ్యేటట్లు చూడాలని, ఓటింగ్ శాథం పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల తహశీల్దార్‌లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మొగళ్ళపు చెన్నకేశవరావు, కె పుల్లయ్య, సత్యవరపు సంపూర్ణ, సయ్యద్ సలీమ్, కాట్రం స్వామిదొర, రామకృష్ణ, బండారు చంద్రశేఖర్, పొదిలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే చీడ పీడల నివారణ





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే చీడ పీడల నివారణ సాధ్యమౌతుందని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె గోపాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురంలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆయన మాట్లాడుతూ సాగులో చీడపీడల సమగ్ర యాజమాన్యంతోనే సుస్థిరమైనటువంటి దిగుబడులు సాధించవచ్చున్నారు. రైతులు చీడపీడల ఉధృతిని బట్టి సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలని, పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు వేప నూనె వంటి జీవ సంబంధమైన కీటక నాసినిలను పిచికారీ చేయాలన్నారు. అదే విధంగా లింగ ఆకర్షక బుట్టలు, పక్షిస్తావరాలు, దీనపు ఎరలు, రక్షక పంటలు వంటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పంటల సాగులో యాంత్రీకరణ ఆవశ్యకత, మేలైనా శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, జీవ రసాయనాల ప్రాముఖ్యతలపై కె నాగాంజలి, డాక్టర్ జంబమ్మ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పావని, డాక్టర్ రెడ్డిప్రియలు వివరించారు. అదే విధంగా రైతుల పొలాలను సందర్శించి పామాయిల్ తోటల్లో కొమ్ము మొక్క పురుగు ఉధృతిని గమనించారు. దీని నివారణకు కార్బో ఫ్యూరాన్ గులకలను మొక్కల మొవ్వలో వేసుకోవడంతో పాటు పశువుల ఎరువుతో పాటు తప్పని సరిగా ప్రతీచెట్టుకి 2నుండి5 కిలోల వేప పిండిని వేసుకోవాలని సూచించారు. బరాన్ నివారణకు ప్రతీ చెట్టుకి 100కిలోల బోరాక్స్‌ను రెండు సమాన భాగాలుగా చేసుకొని జూన్, జూలైలో సగం, జనవరిలో సగం వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ



*అశ్వారావుపేట టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేట మండల విద్యావనరుల కేంద్రంలోని భవిత కార్యాలయంలో బుధవారం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియెథెరఫీ శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల పరిధిలోని దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరఫీ చేశారు. శిబిరంలో చేసిన అంశాలను ఇంటివద్ద తల్లిదండ్రులు శ్రద్ధగా పిల్లలతో చేయించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్‌లో పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం

*అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రబాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా జరిగింది. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు పరీక్షల సమయంలో పాటించాల్సిన విధానాల గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒకమాట అనాలన్నా భయపడే సమాజంలో మనం ప్రస్తుతం బ్రతుకుతున్నామని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు గమనించాల్సింది చాలా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు మిమ్మల్ని దండించారంటే అది మీ మంచికే అని మీరంటే కోపంతో కాదని అన్నారు. వీటిని అర్థం చేసుకొని చక్కగా చదువుకుంటూ ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలలో 10/10 గ్రేడ్ పాయింట్‌లు సాధించిన వారికి మంచి బహుమతులు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు నర్సింహారావు, బాలస్వామి, కొండలరావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ డే వేడుకలు

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,13,*

జాతీయ పెన్షనర్ డే వెడుకలను స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అద్యక్షులు రావెల్లి లజయ్ కుమార్ ద్యక్షతన నిర్వహంచారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ విశ్రాంత ఉద్యోగుల సంఘం పలు సేవ కార్యక్రమలు నిర్వహిస్తూందని తెలిపారు. గుడ్ మార్నింగ్ పెన్షనర్ కార్యక్రమం ద్వారా విశ్రాంత ఉద్యోగస్తూల అరోగ్య పరిస్థితులను తెలుసు కుంటున్నట్లు తెలిపారు. కంటి వైద్య పరిక్షలు నిర్వహంచి ఖమ్మం, వరంగల్ కంటి అసుపత్రి వారి సహాయంతో కంటి ఆపరెషన్‌లు చెపిస్తూన్నట్లు తెలిపారు. పెన్షనర్ మిత్రులు చనిపోయిన విషయన్ని వెంటనే యస్.టి.ఒ.కార్యలయ దృష్టికి తీసుకు వెళ్లి ప్యునరల్ చార్జెస్ వెంటనె అందే విదంగా కృషి చేస్తూ వివిదా సేవ కార్యక్రమలు చేస్తూన్నమన్నారు. అశ్వారావు పేట ఎస్.టి.ఒ, మాట్లాడుతూ పెన్షనర్‌లకు మా ఆఫీస్‌లో ఎటువంటి ఇబ్బంది కలగకుండ వెంటనె పని చేస్తానని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూర్యనారయణ, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, అత్తూలూరి వెంకట రామారావు, చినబాబు. విశ్రాంత ఉద్యోగులు పాల్గోన్నారు.

## మేర కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి.13*

,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో మేర కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడం పట్ల దమ్మపేట మేర సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేర సంఘ అద్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హమి మేరకు మేర కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయించి మేర కులస్తూల చిరకాల కోరిక నెరవెర్చినందుకు ముఖ్యమంత్రి, సహచర మంత్రులకు, మేర కులస్తూల సంక్షేమనికి దోహదపడుతున్నా కాంగ్రెస్ పార్టికి దమ్మపేట మేర (దర్జీ) సంక్షేమ సంఘం తరపున దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ సంఘ అద్యక్షుడు మేడిది గవరయ్య, రావెల్లి చెన్నాయ్య, రాజరావు, రాఘవలు, కుమారస్వామి, నిమ్మల వెంకటేశ్వరావు, నరసింహరావు, గట్ల వెంకన్న, సతీష్, రెబ్బు సాయి తదితరులు పాల్గోన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



*దమ్మపేట, మార్చి 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పూర్వ విద్యార్థి పెంకె విజయ్‌బాబు సహకారంతో పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నగర్ యూత్ బొబ్బిలి చైతన్య, గణేష్‌లు కలిసి పాఠశాలలోని 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ పరీక్షలను మంచిగా వ్రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరళ, పెంకె గణేష్, పిల్లి రవి, బడుగు పవన్, అఖిల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షణీయం



*దమ్మపేట, మార్చి 13 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం పట్ల మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక వాసవి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తాజాగా మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించి ఆర్యవైశ్యుల చిరకాల కోరికి నెరవేర్చిన సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు దారా ప్రసాద్, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, కొనకళ్ల చక్రధర్‌రావు, దొడ్డ వినోద్, సతీష్, బూత్ కమిటీ ఇంచార్జి కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రభాతవార్త:*

పట్టణ మీప మెరుపు కానీలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయన బాధిత కుటుంబానికి అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో సమాయం చేశారు. బాధిత పోలయ్య కుటుంబాన్ని బుధవారం పరామర్శించి వారు ఆ కుటుంబానికి దుస్తులు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి లోక్‌నాద్ గుప్త, భోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, దూపకుంట్ల శ్రీనివాసరావు, కంచర్ల సత్తిబాబు, చీమకుర్తి సతీష్, సత్యవరపు బాలగంగాధర్, వేముల పవన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

## -రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు-ఇది ప్రజల ప్రభుత్వం పొంగులేటి శ్రీనివాసరెడ్డి











**వైరా,మార్చి13,ప్రభాతవార్త:**
వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్‌ను సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు అనుసంధానం సీతారామ ప్రాజెక్ట్ కాల్వకు రూ.100కోట్లు నిధులు మంజూరు చేశారు. వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, భారీ నీటిపారుదలశాఖా మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వైరా రిజర్వాయర్‌ను బ్యాలెన్స్ రిజర్వాయర్‌గా మార్చేందుకు సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌ను అనుసంధానం చేస్తామని అన్నారు. అనుసంంధానం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడినడ రూ.100కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ అనుసంధానంతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు, త్రాగునీరు అందిస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు15లోపే సీతారామ ప్రాజెక్టు నీళ్ళను వైరా రిజర్వాయర్‌లోకి అనుసంధానం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు నీరు అందించడం తన చిరకాల కోరిక అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెవెన్యూశాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిన్న క్యాబినెట్‌లో మీటింగ్‌లో మీ మనసులో ఉండే తెల్లరేషన్‌కార్డు అర్హులైన వారందరికి ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకుందని ఇది ప్రజల ప్రభుత్వం ప్రజాపాలన మీ వద్దకే పంపామని మీ కష్టాలు తెలుసుకున్నామని ఈ ప్రభుత్వ లక్ష్యం ఒకటే ఎమ్మెల్యే గాని, మంత్రులు గాని, ముఖ్యమంత్రి గాని ఉంది ముఖ్యం కాదని, సోనియాగాంధి చెప్పినట్లు ఇది పేదవాడి ప్రభుత్వం అని పేదవాడు కష్టాలు తీర్చే ప్రభుత్వమని, ఇది ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. రాజ్యంలో మీరు కోరుకున్న విధంగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పామని మూడు నెలల్లోనే 31వేల ఉద్యోగాలు ఇచ్చిన మీ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కలెక్టర్ గౌతం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి తాళం



**కారేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**
పలు ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పర్యవేక్షణలోపించడంతో సిబ్బంది కేంద్రాలను సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శలు వస్తున్నాయి. సింగరేణి మండలం సామ్యతండా అంగన్వాడీ కేంద్రం పనిచేసే సమయాల్లో బుధవారం అంగన్వాడీ కేంద్రం మూసివేయబడి ఉంది. అంగన్వాడీ కేంద్రం ఉదయం 9గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు పనిచేయాల్సి ఉంది. ఈ కేంద్రాల్లో పని చేసే ఒకరు సెలవుపై వెళ్ళారని మరొకరు పనిమీద ఊరికి వెళుతూ.. అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసి వెళ్ళినట్లు సమాచారం. కాగా ఈ అంగన్వాడీ కేంద్రం మంగళవారం కూడా పనిచేయలేదు. ఏదో ధర్నా ఉందని సిబ్బంది ఎవ్వరు పాఠశాలకు రాకపోవడంతో అంగన్వాడీ కేంద్రం తాళాలు తీయలేదు. చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వాలు రూ. వేలు వ్యయం చేసి పౌష్టికాహారం అందివ్వడంతో పాటు రూ. లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు వ్యయం చేస్తూంటే పలు సెంటర్ల పనితీరు విధానంలో మార్పులు రావాల్సి ఉంది. దీనికి సంబంధించి అంగన్వాడీ సూపర్‌వైజర్ పుష్పావతిని వివరణ అడుగుతూ... ఉదయం సమయంలో అంగన్వాడీ టీచర్ ఫోన్ చేసి సాయంకాలం పని ఉంది వెలుతున్నానని చెప్పినట్లు తెలిపారు.

# సభ్యత్వాల నమోదు ను ప్రారంభించిన కనకరాజు



**కొణిజర్ల,మార్చి13,ప్రభాతవార్త:**
కొణిజర్ల మండలంలోని పెద్దమునగాల గ్రామంలో యూనిటీ ఆఫ్ మాల ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బైరం బాలరాజు మీసాల నాగసైదులు ఆధ్వర్యంలో సభ్యత్వాలను గ్రామంలోని యూనిటీ ఆఫ్ మాల సభ్యులకు అందజేశారు. కనకరాజు మాట్లాడుతూ ఖమ్మం జిల్లావ్యాప్తంగా మాలలను ఐక్యతం చేయాలనే లక్ష్యంతో వారికి అండగా నిలిచేందుకు సమిష్టి నిర్ణయంతో వారి అభివృద్ధి కోసం ఐక్యత కోసం ఈ సంఘం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. మాలలపై జరుగుతున్న దాడులు అన్యాయాలు అక్రమాలపైన ఈ సంఘం ఎదురు నిలిచిప ఓరాటం జరుగుతుందని చెప్పారు. అందుకే ఏ మండలానికి వెళ్లిన సభ్యులుగా చేరేందుకు అనేక మంది మాలలు ముందుకు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. రానున్న కాలంలో మాలల ఐక్యత కోసం ఐక్యకార్యచరణతో ముందుకు సాగుతామని ప్రతిఒక్కరూ కూడా ముందుకు వచ్చి సభ్యత్వాలు నమోదులో పాల్గొని మాలల యొక్క అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేసుకొని మరింత అభివృద్ధి దిశగా పయనిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యూనిట్ ఆఫ్ మాల సభ్యులు ఆనందరావు, పలువురు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### సీఎం చిత్రపటానికి మున్నూరు కాపు సంఘం అభిషేకం



**కారేపలి, మార్చి 13, ప్రభాతవార్త :**
ఎన్నో సంవత్సరాలు తరబడి నిరీక్షణకు ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సీఎంకు రుణపడి ఉంటామని మున్నూరు కాపు సంఘం నేతలు పగడాల మంజుల, అడప పుల్లారావు, గమ్మిడి నర్సింహారావులు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సింగరేణి మండల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం మున్నూరు కాపు సంఘం నేతలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని పగడాల మంజుల ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు మున్నూరు కాపు కులస్తులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా అందుకు సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భటివ్ట విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, వైరా శాసన సభ్యుడు మాలోతు రాందాస్‌నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ముత్యాల సురేష్, తేళ్ళ శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కంచి రమేష్, నూకల నగేష్, బండి శ్రీణివాసరావు, బండి వెంకన్న, కవాటి సురేష్, నర్సింగ్, అశోక్, ఆది సతీష్, నూకల శ్రీధర్, కేతిమల్ల పృథ్వీరాజ్, కందుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### నీరు మళ్ళింపు శంకుస్ధాపనకు వైరా బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి,మార్చి 13, ప్రభాతవార్త :**
సీతారామ ప్రాజెక్టు నీళ్ళు వైరా రిజర్వాయర్‌లోకి మళ్ళించేందుకు బుధవారం వైరాలో జరిగే శంఖుస్ధాపన కార్యక్రమానికి కారేపల్లి మండల కాంగ్రెష్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్, ఎస్సీ సెల్ నాయకులు మేదరి వీరప్రతాప్ (టోనీ) యూత్ కాంగ్రెష్ నాయకులు వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ మనియార్, గుగులోత్ భీముడు, బోడ సెట్రం, కిలారి అప్పారావు, జాని, బాబు, వినోద్, నవీన్, రవీందర్, భగవాన్‌దాస్, మహిళా నాయకురాళ్ళు గుగులోత్ నాగవేణి, తోటకూరి శోభారాణి, గుగులోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తొంబై రోజుల్లోనే పథకాలన్నీ ప్రవేశపెట్టిన ప్రభుత్వం

కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొంబై రోజుల్లోనే ప్రభుత్వ పథకాలన్నీ ప్రవేశపెట్టిందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో రూ. 15 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి కాగా వాటిని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో రూ. 30 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో భారీ సందోహంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సర్వేల ప్రకారం అన్ని పథకాలు అందుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట



ప్రకారం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అవసరం ఉన్న ప్రతి చోటా బోర్లు వేయటం జరుగుతుందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులు సమకూరుస్తున్న ఖమ్మం జిల్లా మంత్రులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, యువకులు, రైతులకు పెద్దపీట వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ



కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి చందర్‌రావు, ప్రభాకర్, నగేష్, ఏనుగు సత్యంబాబు, ఏపూరి లోకేష్, మంగవతి, ఎను, డిటి బాబ్జి ప్రసాద్, ఎతు వెంకటేశ్వరరావు, ఎండిఓ, దారా రంగ, ఉస్మాన్, పసుపులేటి శ్రీనివాస్, తూముల నరసింహాచారి, గోపాచారి, తూముల శ్రీనివాసచారి, పాటు కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# రామాయణాన్ని తెలుగులో అర్ధమయ్యేలా రచించిన కవయిత్రి మొల్లమాంబ

## జయంతి వేడుకల్లో రాష్ట్రశాఖ అధ్యక్షులు నేదునూరి

సత్తుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

రామాయణాన్ని తెలుగులో సామాన్య ప్రజలకు అర్ధమయ్యే ప్రజావాణిలో రచనలు చేసిన మొట్ట మొదటి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ పండితులను, పామరులను మెప్పించిన బహుజన సాహితి రత్నం కుమ్మరి మొల్ల అని తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్రశాఖ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవ భవన్ ట్రస్టు ఉపాధ్యక్షులు, సామాజిక ఆర్థిక, అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అభివర్ణించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు టాంక్ బండ వద్ద తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహం వద్ద ఆతుకూరి మొల్లమాంబ 583 జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రీయ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర



అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ ఆనాడు 583 సంవత్సరాల క్రితం మహిళలు అణిచివేతకు, వివక్షకు గురై స్త్రీ విద్యకు దూరంగా ఉన్న రోజుల్లో కుమ్మరి కులంలో జన్మించిన మొల్ల ధైర్యంగా ముందుకు వచ్చిన మొల్ల రామాయాన్ని మనసుకు హత్తుకునేలా రచించడంలో ప్రదర్శించిన సాహితీ ప్రతిభను స్ఫూర్తిగా తీసుకొని మహిళాలోకం మహిళా సాధికారిత సాధనకు కృషి చే యడమే లక్ష్యంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మొల్ల గురువులు లేని సహజ కవయిత్రి అని, సమకాలిన సమాజం నుండి మొల్ల ఆదరణ, గుర్తింపు పొందలేక పోయారని ఆమె కుమ్మరి కులం ఆత్మ గౌరవ ప్రతీక అని టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల రామనాథం అన్నారు. మొల్ల అంటే మల్లె అని అర్ధం.

కవయిత్రి మొల్ల తన రామాయణ రచనలో మల్లెపూల సౌరభాలు సాహితీ లోకానికి అందించిన కవయిత్రిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని, బెస్ట్ ఆర్టిస్టు అవార్డు గ్రహీత నేదునూరి సరిత కుమారి అన్నారు. అనంతరం మొల్లమాంబ చిత్ర పటానికి రాష్ట్ర స్థాయి కుమ్మరి సంఘం ప్రముఖులు మరియు పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కుమ్మరి శాలివాహన శ్రీశైలం సత్రం ట్రస్టు చైర్మన్ బండారు భిక్షపతి, లక్ష్మీ, నరేష్ ప్రజాపతి, టికెఎస్ సలహాదారు టి. యాదగిరి, సూర్యనారాయణరావు, అరుణ్, నారాయణ,ప్రముఖ శిల్పిరాజు బాడిన వీరబాబు, సేవా సభ్యులు, సలహాదారులు వెంకటప్పారావు, రచయిత వెంకటరమణ, ఎడమ నారాయణ తదితరులు పాలొగన్నారు.

# కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓసీలో విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్య,సంరక్షణ మరియు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశానుసారం బుధవారం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కాలరీస్ మేనేజర్ నర్సింహారావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సమీపించిన దృష్ట్యా జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం క్వారీలో షెల్టర్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, వర్క్‌షాప్ డంపర్ సెక్షన్‌లో వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలని,



హెచ్.ఇ.ఎం.ఎం సెక్షన్‌లో డంపర్లు మరియు శవల్స్ లాడర్ హ్యాండిల్స్ క్లాత్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బాంబ్ బ్లాస్టింగ్ సమయాలను మార్చాలని, దుమ్ము, దూలిని అరికట్టేందుకు నూతనంగా వాటర్ ట్యాంకర్లను తెప్పించి స్ప్రే చేయించడంతో పాటు క్యాంటిన్‌లో మరియు రెస్ట్ హాల్స్‌లో అవసరమైన చోట ఏసీలు మరియు కూలర్లను ఏర్పాటు చేయాలని కోరారు. పై సమస్యలతో పాటు తదితర సమస్యలను మేనేజర్ నర్సింహారావుతో చర్చించడం జరిగింది. ఇందుకు మేనేజర్ నర్సింహారావు సానుకూలంగా స్పందిస్తూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు బట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ రామారావు, సమ్మయ్య, పొట్టి కిరణ్, తిరుమలరెడ్డి, రషీద్, రఫి, శ్రీధర్, ఖలీల్, రవి కుమార్, రమేష్, బాలకృష్ణ, రాము, నర్సింహారావు, శ్రీకాంత్, తదితర ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రరావు బంజరలో పోలీస్ కవాతు

పెనుబల్లి, మార్చి 13, ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అతి సమస్యాత్మక గ్రామమైన మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామంలో పోలీస్ ఉన్నతాధికారులు, కేంద్ర సాయిధ బలగాలు, పారా మిలటరీ బలగాలతో బుధవారం సాయంత్రం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వియం. బంజర ఎస్సై వెంకటేష్, పారా మిలటరీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## తల్లాడ ఆర్యవైశ్యుల్లో వెల్లివిరిసిన ఆనందం



తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త

నిత్యం బిజీగా ఉండే ఆర్యవైశ్యుల్లో ఒక్కసారే ఆనందం వెల్లివిరిసింది. మూడు నెలల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి



నాయకత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయటంతో ముందుగా వాసవి కళ్యాణ మండపం వద్ద రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రింగ్ రోడ్డు వద్ద ప్రదర్శనగా చేరి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని సంఘం నాయకులు ఆరోపించారు. ఈ కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా ఆర్యవైశ్యుల్లోని పేదలకు న్యాయం జరుగుతుందనే భావన కలిగిన ఆర్యవైశ్యులకు ఎంత వరకు లాభం చేకూరుతుందో వేచిచూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నంబూరి మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్‌రావు, చిత్తలూరి రమేష్, జవ్వాజి నరసింహారావు, జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి పెద్ద నగేష్, జవ్వాజి చిన్న నగేష్, దారా శ్రీనివాసరావు, మిట్టపల్లి కృష్ణ, మిట్టపల్లి నరసింహారావు, అనుమోలు సర్వేశ్వరరావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, దారా విష్ణుమోహన్‌రావు, నేరెళ్ళ చిన్నస్వామి, పసుమర్తి భద్రయ్య, వేమిశెట్టి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కాశ్మీర శివాలయం హుండీ లెక్కింపు



కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర కాశ్మీర శివాలయం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దేవాదాయ జిల్లా ఇన్స్‌పెక్టర్ సమత, ఆలయ కమిటీ ఈఓ ఎస్‌విడి ప్రసాద్, చైర్మన్ ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపు కార్యక్రమంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 30 వేలు ఆదాయం పెరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యనుముల రాము, అబ్బూరి వీరేందర్, బూరి లక్ష్మయ్య, పెద్ద బోయిన శివ, తిరుమలగిరి లక్ష్మయ్య, ఎర్రబడి నాగమణి, గ్రామపెద్దలు పెద్దబోయిన నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, రాచబంటి శ్రీను, బోబోలు రమేష్, సాయిని రవి, కందుల జోజి, జక్కు కృష్ణ, పెద్దబోయిన విజయ, కాకిత రామారావు, ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

సత్తుపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కులానికి ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో బుధవారం ఆర్యవైశ్య మండల,పట్టణ మరియు వాసవి క్లబ్ సత్తుపిల్ల గ్రేటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్, ఆర్యవైశ్యులు

పాలాభిషేకం చేశారు. మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి మరియు సహచర మంత్రి వర్గ సభ్యులకు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాఘమయి దయానంద్‌లకు సత్తుపల్లి మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్‌లు ధన్యవాదాలు తెలిపాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు



సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్‌లు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేట్ ఏర్పాటుకు గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని ఆర్యవైశ్య కార్పొరేట్ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నీలాద్రి దేవాలయ ట్రస్టు బోర్డు సభ్యులు గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో ఉన్న నిరుపేద కుటుంబాలకు బాసటగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డికి సహచర మంత్రి వర్గ సభ్యులకు మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, సత్తుపల్లి మండల, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్, కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి వంటిపల్లి ఆదినారాయణ, కోశాధికారి పెనుగొండ రమేష్, వాసవి క్లబ్ కార్యదర్శి వనమా నరేష్, గుడిమెట్ల గాంధీ, గుండు ఉమా మహేశ్వరరావు, మల్లూరు సూర్యనారాయణ, మొరిశెట్టి సాంబశివ గుప్తా , గంగిశెట్టి ప్రసాద్, అయ్యప్ప శ్రీనివాస్, రతికంటి సత్యబాబు, దోసపాటి ప్రసాద్, గుడిమెట్ల ప్రసాద్, అడపా సత్యనారాయణ, యువజన సంఘం బాధ్యులు చవ్వా సన్నీ, వంటిపల్లి కిరణ్, పసుమర్తి నగేష్, కాకర్ల జగన్, గన్నవరపు చరణ్, కర్నూరపు మురళీ కృష్ణ, వెంకటేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రేకులు ఫెయిల్ - కలవర్టును ఢీ కొట్టిన లారీ

కామేపల్లి,మార్చి 13, ప్రభాతవార్త :

బ్రేకులు ఫెయిల్ కావడంతో కలవర్టును లారీ ఢీ కొట్టిన ఘటన కామేపల్లి మండలం పండితాపురం బైఫాస్ రోడ్డు వద్ద ఇల్లందు, ఖమ్మం వెళ్ళే ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. లారీ రహదారికి అడ్డంగా నిలిచిపోవడంతో కాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీందో 2గవంటల పాటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై స్పదించిన ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, జేసీబీని పిలిపించి రహదారిపై అడ్డుగా ఉన్న లారీని పక్కకు జరిపించారు. దీంతో వాహన రాకపోకలు తిరిగి ప్రారంభమైయ్యాయి.

## మంత్రి తుమ్మలకు కృతజతలు తెలిపిన తిలక్

కార్పొరేషన్, మార్చి13, ప్రభాతవార్త:-



తాను అడిగిన వెంటనే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 36వ డివిజన్‌లో హెల్త్ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ హర్షం వ్యక్తం చేశారు.స్థానిక ట్రంకురోడ్డులోని అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ ప్రక్కన డిఈవో ఆఫీస్‌లో ఖమ్మం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు.15వ పంచవర్ష ప్రణాళిక నుంచి 43లక్షల రూపాయలు అర్బన్ ప్రైమరీ సెంటర్ నిర్మాణానికి మంజూరు చేశారని తిలక్ తెలిపారు.ఖమ్మం త్రిటౌన్ ఏరియాలోని నిరుపేద మద్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని వారికి హెల్త్ సెంటర్ ద్వారా వైద్యసేవలు అందజేయవచ్చని తెలిపారు.ఇక నుంచి దూరపు ప్రాంతానికి వైద్య సేవ కోసం ఫైలు వెళ్లవలసిన అవసరం లేదని కాంగ్రెస్ సర్కార్ మన ప్రాంతంలోనే అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్మించడానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ వి.పి.గౌతమ్, నగర మేయర్ పునకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ సురభీ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పాల్గొన్నారు.

## స్థిరతమే విజయసూత్రం

ఖమ్మం విద్యావిభాగం,మార్చి13,ప్రభాతవార్త:-

ఎటువంటి ప్రభావాలకు లోనుకాకుండా ఏకాగ్రత,పట్టుదలతో నాలుగు సంవత్సరాలు ఎవరైతే నిలకడగా రాణిస్తారో వారే విజేతలుగా నిలుస్తారని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు అన్నారు. జె.యన్.టి.యు ప్రకటించిన ప్రథమ సంవత్సర ఫలితాల్లో అత్యధిక యస్.జి.పి.ఎ సాధించిన విద్యార్థినుల అభినందన సభలో చైర్మన్ డాక్టర్ నవీన్‌బాబు మాట్లాడుతూ కష్టతరమైన సబ్జెక్టులను ఆకళింపు చేసుకుని అన్ని అంశాలపై సాధికారత సాధించగలిగితే విజయం దానంతటదే వస్తుందని అన్నారు.94సి జిపిఎతో విశ్వవిద్యాలయ స్థాయిలో అద్భుత ప్రద ర్శన చేసిన యం.బార్గవిని ప్రత్యేకంగా మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్, శాఖాధిపతులు కుమారస్వామి, ఐ.నరసింహారావు, డి.రమేష్ అధ్యాపకులు సతీష్, వీరా, రాంబాబు, బ్రహ్మం, స్రవంతి, కీర్తి, రాణి, మంజుల పాల్గొని విజేతలను అభినందించారు.

## కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పాలాభిషేకాలు





ఖమ్మం,మార్చి13, ప్రభాతవార్త:-

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే 16కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది.పలు కులాలకు కార్పొరేషన్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. తుమ్మల క్యాంప్ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి మంత్రుల చిత్రపటాలకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళీ ఆధ్వర్యంలో పద్మశాలీలు పాలాభిషేకం నిర్వహించారు.అదే విధంగా ఆర్య,వైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. వీరితో పాటు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు నేతృత్వంలో కాపులు పాలాభిషేకం చేపట్టి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాపు సంఘం నేతలు ఆకుల గాంధీ, కనిశెట్టి విజయ్‌కుమార్, జాబిశెట్టి శ్రీనివాస రావు, వెంకటేశ్వరరావు, నర్సయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, పారా ఉదయ్ పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి,గుమ్మడివెల్లి శ్రీనివాస్, దేవకి శ్రీనివాస్, వరప్రసాద్, పుల్లారావు, సతీష్, చిన్ని కృష్ణారావు, గోపాలరావు, బాలగంగాధర్ తిలక్, లక్ష్మి నరసింహారావు, గెల్లా కృష్ణవేణి, దనుంజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, చిలకమర్రి శ్రీనివాస్‌బాబు, బండారి శ్రీను, సత్యనారాయణ, కొండల్‌రావు, వీరభద్రం, సంపత్, శ్రీధర్, శివ, సతీష్‌బాబు, జివిఆర్ వేణు, నాగేశ్వరరావు, దివ్యమూర్తి పాల్గొన్నారు.

## అర్జేసి కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన కెసిఆర్

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:-





కొత్తగా పెళ్లైన నూతన దంపతులను గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఆర్‌జేసి కృష్ణ కుమార్తె ధాత్రి దంపతులకు కెసిఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా వర్థిల్లాలని ఆశీర్వదించారు.ఎమ్మెల్యే కవిత జన్మదినం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు కృష్ణ దంపతులతో పాటు నూతన వధూవరులు సైతం బుధవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లారు. కవితకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరులకు కవిత కూడా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటికి వచ్చిన కృష్ణతో పాటు ఆయన కుమార్తె దంపతులకు కూడా కెసిఆర పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సత్కరించారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కుటుంబ నియంత్రణను సద్వినియోగం చేసుకోండి

నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:



నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు జరపనున్నట్లు డిసిహెచ్‌ఎస్ డాక్టర్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గైనకాలజిస్ట్ డాక్టర్ మంగళ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ధీయెటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ అస్మా, డాక్టర్ కవిత, డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ రమణమూర్తి, సిహెచ్‌వో చావ దుర్గ, స్టాఫ్‌నర్సు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం



నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం పట్ల నేలకొండపల్లి మండల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పద్మశాలి సంఘం నాయకులు పాలాభిషేకం చేసారు. అలాగే, పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పాలేరు నియోజకవర్గం కార్యదర్శి తుమ్మ ఉపేందర్, నేలకొండపల్లి మండల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఎలిగేటి గిరి, సామాల కోటేశ్వరరావు, నాయకులు తుమ్మ వెంకట్రావ్, మహేశ్వర అప్పారావు, మురళీ, ఎలిగేటి వెంకటేష్, సామాల మల్లిఖార్జునరావు, బొమ్మ వేణు, పాపాని సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించడం పట్ల మండల సిపిఐ మండల సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేసారు. బుధవారం విలేకరులతో మారిశెట్టి మాట్లాడుతూ ఇది మంచి శుభ పరిణామమని ఆయన చెప్పారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేవ్వరరావుకు, రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు తోట శ్రీను, పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కందికొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.రామచంద్రరావు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతగా జరిగేలా సహకరించాలి

**-ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే దృష్టికి తీసుకురావాలి**

**మణుగూరు ఆల్ పొలిటికల్ పార్టీల సమావేశంలో ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**



*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :*

పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఏఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆల్ పొలిటికల్ పార్టీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల శాసన సభ ఎన్నికలు జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏవిధంగా సహకరించారో అదే విధంగా పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు తోడ్పాటును అందించాలని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. ఎన్నికల కోడ్ రానందున ప్రస్తుతం ఓటరు నమోదు కార్యక్రమం నడుస్తుందని సంబంధిత తహసీల్దార్లు, బీఎల్‌వోలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలన్నారు. 9 సహాయ పోలింగ్ స్టేషన్ల కొరకు ఈసీకి ప్రతిపాదనలు పంపించి ఓటర్లకు ఓటు వేసేందుకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినేట్‌లో ఆయనే నెంబర్2

**జోన్ 3 నుండి జోన్ 2 కు మారుస్తాం**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మూడో జోన్‌లోని ఎర్రుపాలెం మండల ఆయకట్టును రెండో జోన్‌కు మారుస్తాం**

**నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రకటన**

**పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్**

**(మధిరరూరల్-ప్రభాతవార్త):**

నాగార్జున్‌సాగర్ ఎడమ కాల్వ పరిధిలో మూడో జోన్‌లో ఉన్న మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం ఆయకట్టును రెండో జోన్‌లోకి మారుస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంజిల్లా మధిరలో ట్యాంక్ బండ్ నుంచి నిధానపురం వరకు రూ.పదికోట్లతో నిర్మించనున్న నాలుగులైన్ల రోడ్డు, మధిర నుంచి ఆత్కూరు వరకు బీటీ రోడ్డు విస్తరణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను వరుస క్రమంలో అమలుచేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలుచేస్తున్నామని వివరించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కేబినెట్‌లో చాలా పవర్‌ఫుల్ అని, ఆయనే నెంబర్ 2 అని పేర్కొన్నారు. ఎన్నెస్పీ సాగునీటి కాల్వలకు చివరి ఆయకట్టు ఎర్రుపాలెం, మధిర మండలాలు ఇప్పటివరకు జోన్ 3నుంచి సాగునీరు సరఫరా అవుతున్నందున చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు జోన్ 3ని జోన్ 2లోకి మారుస్తూ అధికారికంగా ఈరోజు నుంచే ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు మొండితోక లత, శీలం విద్యాలత, ఎంపీపీ మెండెం లలిత, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, ఆదిమూలం శ్రీనివాసరావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, బిట్రా ఉద్దండయ్య, పులిబండ్ల చిట్టిబాబు, తలుపుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని వినతి

కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోరారు. బుధవారం మధిర వచ్చిన భట్టి, ఉత్తమ్‌ను డాక్టర్ రామనాథం కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 16కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసిందని, కమ్మవారిలో కూడా కడుపేదవారు ఉన్నారని వారి పిల్లల విద్యా వ్యాపారపరంగా అభివృద్ధిలోకి వచ్చేందుకు కమ్మ కార్పొరేషన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు.





# దూదేకులలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**18లక్షల జనాభా కలిగిన దూదేకులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అద్యక్షులు షేక్ సయ్యద్ బాషా**

**ఖమ్మం, మార్చి13, ప్రభాతవార్త:-**

దూదేకుల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నూర్‌బాష్ దూదేకుల (బి.సి) ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు షేక్ సయ్యద్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 18లక్షల జనాభా కలిగిన దూదేకుల కులాలకు ఇందిరమ్మ రాజ్యంలో తగిన గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.16కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం దూదేకులను కూడా బిసిలుగా పరిగణించి తగిన న్యాయం చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని కాని తెలంగాణలో మాత్రం ఏర్పాటు చేయకపోవడం బాధకరమని అన్నారు.గత ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించిన పట్టించుకోలేదని తమ సమస్యలు పరిశీలించాలని విజ్ఞప్తి చేసినా ఏనాడు కూడా గత ప్రభుత్వం చెవిన పెట్టలేదని ఆవేదన వెల్లిబుచ్చారు.దూదేకుల ముస్లిం మైనార్టీలకు న్యాయం జరగాలంటే ప్రభుత వ్వం మారాలని ఆదిశగానే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తమ ఓటు అనుకూలంగా పడ్డాయని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరుగుతుందని భరోసాతో వేడుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి దూదేకుల కులంకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానిబేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీనాబీ,జిల్లా అధ్యక్షులు రహీమ్‌పాషా, నగర అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సభ్యులు లాల్ సాహెబ్, సాహెబ్ హుస్సేన్, సిద్దిక్‌పాషా, మదర్‌సా తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేయాలి

**మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వరరెడ్డి**





**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 :**

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి పీకేఓసీ-2, పీకేఓసీ-4, మణుగూరు ఓసీ గనులు సందర్శించి వ్యూఫాయింట్ ద్వారా క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయా గనుల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటించాలని కోరారు. సమిష్టి కృషితో ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని అన్నారు. యాంత్రి శక్తిని, మ్యాన్ పవర్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌తోపాటు ఇతర వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా అయ్యేలా నిరంతరం ఏరియా అధికారులు పర్యవేక్షించాలన్నారు. 2024-25 వార్షిక లక్ష్య సాధనకు సంసిద్ధులై బొగ్గు ఉత్పత్తి రవాణలో సరికొత్త రికార్డులు సృష్టించాలన్నారు. దుమ్ము, దూళి నియంత్రణకు, వాయు కాలుష్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా అనునిత్యం పూర్తి స్థాయిలో డస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని ఎంఎస్ దుర్గా, ఎంఎస్ మహాలక్ష్మీ, ఆఫ్‌లోడింగ్ యాజమాన్యాలను ఆదేశించారు. పీకే ఓసీ విస్తరణకు నూతనంగా మరో 7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఎం.నర్సిరెడ్డి, వెంకటరమణ, లక్ష్మీపతిగౌడ్, టి.వీరభద్రరావు, శ్రీనివాసచారి, రాంబాబు, వీరభద్రులు, రవీందర్, డాక్టర్ శేషగిరిరావు, సీహెచ్ శ్రీనివాస్, షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ సమయపాలన విజయసోపానాలు

**రఘునాధపాలెం,మార్చి13, ప్రభాతవార్త:-**

క్రమశిక్షణ,సమయపాలన విద్యార్దులకు విజయసోపానాలు అని మల్లెమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు పమిడిమర్రి వీరభద్రరావు పేర్కొన్నారు. బుధవారం నాడు మల్లెమడుగు ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్దులకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ నుండి పరీక్షల సామాగ్రిని ట్రస్ట్ చైర్మన పరిశ పుల్లయ్య అందించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్దులు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని,మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు.విలువలతో కూడిన విద్య ద్వారా విద్యార్దులు అత్యున్నత స్దానాలు అదిరోహించాలని,జన్మనిచ్చిన తల్లిదండ్రులను,చదువు నేర్పిన ఉపాద్యాయులను గౌరవించాలని జన్మభూమిని ఎప్పటికి మరవకూడదని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య విద్యార్దులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు కృష్ణవేణి, శారధ, హేమలత, ఉమా మహేశ్వరి, నాగేశ్వరరావు, అన్నాజి, దేవమణి, శైలజ,వెంకట్రావు, సంధ్యారాణి, పాఠశాల విద్యార్దులు పాల్గొన్నారు.

